
Volume IV - Issue V
May 2021

# విద్యార్థి వెలుగు



# ఉదాసీనతను వీడుదాం

## సంపాదకీయం

ప్రపంచవ్యాప్తంగా, కోవిడ్-19 కేసులు పెరగటానికి కారణం, ప్రజలు, నాయకులు పరిస్థితిని తేలికగా తీసుకోవడమే. ఫలితంగా అనేకమంది మందులు, వ్యాక్సిన్‌లు, ఆసుపత్రిలో బెడ్డులు దొరక్క నానా అవస్థలు పడుతున్నారు. అనేకమంది అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోయారు, కోల్పోతున్నారు. చనిపోయినవారిని పాతి పెట్టడానికి, దహనం చేయడానికి క్యూల్లో నించుంటున్నారు. కుప్పలు తెప్పలుగా శవాలు శ్మశాన వాటికలలో కనిపిస్తున్నాయి. కొన్ని చోట్ల శవాలను నదులలో పారవేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రజలు జాగ్రత్త తీసుకోవటంలేదు, ఆజ్ఞల్ని లెక్కచేయకుండా ఉదాసీనంగా జీవిస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు మూడవ వేవ్ కూడా పొంచి ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి ఎప్పుడు, ఎలా ముగుస్తుందో అంతుచిక్కకుండా ఉంది. ఇది కేవలం సమాజ పరిస్థితే కాదు, యేసు క్రీస్తు తన స్వరక్తమిచ్చి కొన్న సంఘంలో కూడా ఇలానే ఉంది.

దేవుని వాక్యంలోని ఆజ్ఞలు, నిబంధనల్ని అర్థం చేసికొని జీవించడానికి దేవుడు అనేక అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ సంఘంలోని విశ్వాసులు వాటి ప్రకారం జీవించటం లేదు. ఫలితంగా, లోకంలో పాపం పట్ల ఉండే ఉదాసీన వైకరి వైరస్ లాగా సంఘంలో కూడా ప్రవేశించింది. దీనివల్ల ఊహించని సంఘటనలు సంఘాల్లో జరుగుతున్నాయి. పాస్టర్లు, బోధకులు, పెద్దలు వాక్య ప్రకారం విశ్వాసులలో ఉండే పాపాన్ని ఎత్తిచూపినప్పుడు, సరిద్దిదుకొని మరలా ఆ పాపాన్ని చేయకుండ ఉండాల్సింది పోయి కొందరు సంఘానికి మానుకుంటున్నారు. మరికొందరు సంఘంలో గొడవలకు తెరదీస్తున్నారు. కొన్నిచోట్ల నాయకులు ఎక్కడ తమ పదవులు ఊడతాయోనని మౌనం వహిస్తూ సర్దుకుపోతున్నారు. అనేక మంది పాస్టర్లు సంఘస్థులతో గొడవలెందుకని సభ్యుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండే విధంగా తమ ప్రసంగాల్లో మార్పులు చేసుకుంటున్నారు. సభ్యులు వెళ్ళిపోతారనో, దశమభాగాల్ని కోల్పోతామేమోనన్న భయంతో వాక్యాన్ని ఉన్నది ఉన్నట్టుగా బోధించుటలేదు. కొందరైతే, వాక్యాన్ని లోతుగా అధ్యయనం చేయకుండా పుస్తకాలలో, ఇంటర్నెట్‌లో దొరికే సమాచారాన్ని చదివి వాటిని బోధిస్తున్నారు (2 తిమోతి 4:3-4). అంతేకాకుండా, సంఘానికి వచ్చే వారు మరలా రావాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు నిర్వహించడం, చర్చి ఆవరణంలో ఉన్నంత సేపు సౌకర్యవంతంగా ఉండేందుకు కోట్లు ఖర్చుపెట్టి పెద్ద పెద్ద భవనాలను నిర్మించడం, వేదికలపై లైవ్ కెమెరాలు కూడా అమర్చి సభ్యులను వాటిపై ప్రొజెక్ట్ చేస్తున్నారు. ఇవి ఎంతో వినోదాత్మకంగా ఉండి మరలా వారిని తిరిగి అదే సంఘానికి వచ్చేలా చేస్తున్నాయి. కేవలం మెగా చర్చిలే కాకుండా దాదాపు చాలా చర్చిలు ఈ ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. వీటి ఉద్దేశం ప్రజలను ఆకర్షించడమే. అయితే సువార్త ప్రకటించి శిష్యులనుగా చేయడానికి లోకములోకి వెళ్ళమని యేసు ఆజ్ఞను ప్రక్కన బెట్టి సంఘం లోపలివారి సౌఖ్యం కోసం ఇన్ని ఏరాట్లు చేయడం దేవుని ఆజ్ఞకు వ్యతిరేకం కాదా? ఇది ఎంత వరకు సబబు?

అవిశ్వాసులను నిర్లక్ష్యం చేయడం, యువతరానికి మాదిరిని మన జీవితాలలో చూపకపోవడం బైబిల్‌కు మన మీద ఉన్న అధికారాన్ని కాదనడమే. ఎందుకంటే, బైబిల్ ఆధారిత నమూనాను పాటించకపోవడం వల్ల సంఘాలలో గొడవలను చూసి సంఘానికి వెలుపల ఉన్నవారు, క్రైస్తవులనే కాకుండా మన దేవుడైన క్రీస్తును, బైబిల్‌ను నమ్మలేని పరిస్థితి ఏర్పడింది. సంఘాలలో నిర్వహించే కార్యక్రమాలు/ఔట్ రీచ్ ప్రోగ్రామ్‌లు ఎక్కువ శాతం సంఘ సభ్యతం కొరకే ఉన్నాయి కానీ దేవుని ఎరుగని వారికోసం కాదు. వీటి నిర్వాహణతో ఎంతో బిజీ అయిపోయి దేవుని రాజ్య వ్యాప్తి కోసం పాటుపడుతున్నామనే అపోహకు గురి అవుతున్నారు. అంతేకాకుండా, సభ్యుల సమయం, శక్తి, ధనం ఎంతో వ్యర్థమవుతుంది. సంఘంలో ఇలాంటి ధోరణి అవలంభిస్తే కొంత కాలానికి క్రొత్త ఆత్మలు చేర్చబడక సంఘం ఎదుగుదల కుంటుపడి నిస్తేజ స్థితిలోకి వెళ్ళుతుంది. చాలాసార్లు సువార్త వ్యాప్తిని మిషనరీలకు, పారా చర్చి ఆర్గనైజేషన్స్‌కు వదిలివేయడం సంఘానికి దేవుడు ఇచ్చిన ఆజ్ఞను విస్మరించడమే. గనుక ఇప్పటికైనా మేలుకొని అరకొర బైబిల్ జ్ఞానంతో కాలాన్ని వెళ్ళబుచ్చక బైబిల్‌లోని ప్రతి లేఖన భాగాన్ని పరిశీలించి, పరిశోధించి, అధ్యయనం చేస్తూ, చదివిన లేఖన భాగానికి విధేయత చూపుతూ, అన్వయించుకుంటూ, పరిశుద్ధాత్ముని సహాయంతో బోధిస్తూ ముందుకు సాగాలి.

భూమి మీద దేవుడు సంఘాన్ని ఉంచిన ఉద్దేశాన్ని ఎరిగి నిస్తేజ స్థితిలో ఉన్న సంఘాన్ని ఉత్తేజ స్థితిలోనికి తీసుకురావాలంటే, నూతన దృష్టి, విశాల దృక్పథాలతో దేవుని వాక్యాన్ని చదువుతూ, భూమి మీద దేవుడు సంఘాన్ని ఉంచిన ఉద్దేశాన్ని అర్థం చేసుకోవాలి. ఏయే విషయాలను నిర్లక్ష్యం చేసామో వాటిని చేయుటకు విధేయతను చూపాలి. ఇది కేవలం మనకోసమే కాక, దేవుని సేవకులంగా/దాసులంగా ఉండటానికి ప్రధాన లక్షణం. వ్యక్తిగత విధేయత చూపించుట కంటే ఎక్కువగా జ్ఞాన సముపార్జన కొరకో, బోధించడం కొరకో బైబిల్ చదివి ఉండవచ్చు. మార్పు రావడానికి జ్ఞానంతో పాటు విధేయత ఎంతో అవసరం. కాబట్టి ఉదాసీన ధోరణిని విడనాడి సంఘ పునరుద్ధరణకు పూనుకుందాం.

క్రీస్తు సంఘానికి ఇచ్చిన ఆజ్ఞలో యు.ఇ.యస్.ఐ దర్శనం కూడా భాగమే. అంతేకాకుండా, సంఘ సభ్యులంగా ఉన్న మనలో కూడా ఉదాసీనత కనిపిస్తుంది. ఒకప్పటి లాగా వాక్యాన్ని లోతుగా ధ్యానించడం, ప్రార్థనా జీవితం లోపిస్తున్నాయి. దిద్దుబాటు, వాక్యానికి విధేయత చూపించడం కరువవుతుంది. అందుకనే మన పరిచర్య ఆశించిన విధంగా ముందుకు వెళ్ళడం లేదు.

సమూయేలు ప్రవక్త సౌలుతో ఈవిధంగా అంటాడు. బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్టము (1 సమూ 15:22,23). దీనిని బట్టి ఒక విశ్వాసి జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైనది "దేవుని మాట వినుట, దానికి విధేయత చూపించుట" అనే విషయం అర్థమౌతుంది. స్పీకర్స్‌గా ప్రసంగాలు చేయవచ్చు, సువార్త ప్రకటన చెయ్యవచ్చు, కానుకలు ఇవ్వవచ్చు, దేవుని కోసం ఎంతో ప్రయాస పడవచ్చు... ఇన్ని చేసినా దేవుని మాటను పూర్తిగా లక్ష్యం చేయకుండా, దానికి మన సొంత ఇష్టాన్ని జొప్పిస్తే ఆనాడు సౌలుతో మాట్లాడిన దేవుడు ఈ రోజు మనతో కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాడు – "తిరుగుబాటు చేయుట సోదెచెప్పుట అనే పాపముతో సమానమని, మూర్ఖతను కనపరచటం విగ్రహారాధనతో సమానమని". గనుక ఉదాసీనతను, అవిధేయతను విడిచి దేవునికి సంపూర్ణంగా అప్పగించుకుందాం. దేవుని పనిని యధార్థతతో చేద్దాం. సంఘ క్షేమం కొరకు ప్రార్థిస్తూ, పనిచేస్తూ, విద్యార్థులను ప్రభువు కొరకై గెలుచుకుందాం.

**– కె. జాన్ భూషణం,** మేనేజింగ్ ఎడిటర్

MAY 2021
VIDYARTHI VELUGU
A publication of the UESI-TS Publication Trust

# విషయ సూచిక


| | |
|---|---|
| పరిశుద్ధుల సమాజం | 4 |
| Church Growth and Apostasy | 7 |
| సంఘ క్షేమాభివృద్ధిలో యుఇయస్ఐ పాత్ర | 10 |
| ఓపెన్ హెూం – కోవిడ్‌కు ముందు, తరువాత | 12 |
| Jagtial | 14 |
| అరిమతయియ యోసేపు | 16 |
| ఐజక్ వాట్స్ | 24 |
| చర్చ్ ఇన్ కోవిడ్ 21 | 26 |
| Once I was 'unreachable to God' No more Now!!! | 30 |



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr.K.John Bhushanam, Hyderabad.
Litt. Dept. Secretary: Mr.Nani Babu, Hyderabad.
**Members:**
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.


## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount to Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount to Ph. 9491595765


**Note:** This account is only for VV & Literature purchases

Theme for
June'21 : Importance of Literature

**Note:** Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన....

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి.
ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన....** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు




WHEN EVERYONE WANTS TO BE A LEADER, YOU GET CONFLICT, NOT PROGRESS BUT A CHURCH FULL OF SERVANTS WILL HAVE UNITY AND GROWTH

- RICK WARREN




– కే. దేవిడ్ రాజకుమార్

ఎవరైన మనలను 'పరిశుద్ధుడు' లేక 'సెయింట్' అని పిలిస్తే అది మనకు కొంచం ఇబ్బంది కరంగా ఉంటుంది. ఎందుకంటే, పరిశుద్ధుడైన వ్యక్తి అనగానే మనం ఇచ్చే అర్థం వేరుగా ఉంటుంది. చాలా కాలం క్రితం చనిపోయి, ఎంతో దైవిక వ్యక్తిగా జీవించి అనేకులను తన బోధల చేత, జీవితం ద్వారా ప్రభావితం చేసిన వ్యక్తికి కాథలిక్ మతంలో అతని పేరుకు ముందు 'సెయింట్' లేక 'పునీత' లేక 'పరిశుద్ధుడు' అనే బిరుదు చేరుస్తారు. అలా ఆ వ్యక్తి పిలువబడాలంటే ఆ వ్యక్తి చాలా ఉన్నతమైన ఆత్మీయ ప్రమాణాలు గల వ్యక్తిగా జీవించి ఉండాలనేది మన అభిప్రాయం. ఎవరైన బ్రతికి ఉండగ అలా పిలిపించుకుంటే ఆ వ్యక్తిని చాలా గర్విష్టిగానో. డాంబికునిగానో అభివర్ణిస్తాం. కాని పౌలు ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు, సంఘంలోని ప్రతి విశ్వాసిని 'పరిశుద్ధుడు' అని పిలవడానికి ఇష్టపడ్డాడు.

> ఎవరైన బ్రతికి ఉండగ 'పరిశుద్ధుడు' లేక 'సెయింట్' అని పిలిపించుకుంటే ఆ వ్యక్తిని చాలా గర్విష్టిగానో. డాంబికునిగానో అభివర్ణిస్తాం. మరి సంఘంలోని ప్రతి విశ్వాసి 'పరిశుద్ధుడు' అని పిలవబడ్డానికి కారణం ఏమిటి?

మత్తయి 16:18 ప్రకారం, 'సంఘం' అను ఈ సజీవుల, పరిశుద్ధుల సమాజాన్ని నిర్మించేవాడు ప్రభువైన యేసు క్రీస్తు. ప్రభువు పునరుత్థానం అయిన తరువాత జరిగిన మొదటి పెంతెకొస్తు పండుగ రోజున పరిశుద్ధాత్మ దేవుడు మొట్ట మొదటి సారి మానవ దేహాల లోపల నివాసం ఉండడానికి దిగివచ్చాడు. ఆ దినమే సంఘం ఆవిర్భవించిన దినం. ఆ దినం నుండి ఈ రోజు వరకు ప్రభువు తన సంఘమును కడుతూనే ఉన్నాడు. ఈ నిర్మాణ క్రియలో దేవుడు అనేకులను సాధనాలుగా వాడుకుంటున్నాడు. యు.ఇ.యస్.ఐ కూడా ఆ సాధనాలలో ఒకటి. దేవుడు ప్రాథమికంగా తన పరిశుద్ధ సంఘమును పరిశుద్ధులతో నిర్మిస్తాడు.

'పరిశుద్ధుడు' అనే మాటకు వాడబడిన గ్రీకు పదం 'హగియోస్' (hagios). అనగా ప్రత్యేకించబడినవారు. దేవునికి కూడా ఆ పదం వాడబడినప్పుడు అదే అర్థం వస్తుంది. పాపం నుండి ప్రత్యేకించబడినవాడుగా దేవుని గుర్తించగలం. సంఘమును పరిశుద్ధుల సమాజంగా దైవవాక్యం గురిస్తున్నప్పుడు దానిని మనం ఎలా అర్థం చేసుకోవాలి? సంఘం, దేవుని పరిశుద్ధ ప్రయోజనముల కొరకు పాపం నుండి, దేవుని నైజమునకు వ్యతిరేకమైన ప్రతిదానినుండి ప్రతేక్యించబడిన మనష్యుల సమాజం. ఫిలిప్పి 4:20–23లో, పౌలు ఈ పదాన్ని ఎంతో స్పష్టంగా సంఘంలోని సాధారణ విశ్వాసులు మొదలుకొని పెద్దల వరకు అందరికి వర్తింపచేసాడు.

పౌలు 'పరిశుద్ధులు' అని విశ్వాసుల గురించి



> “ ఫిలిప్పీ సంఘం లాంటి ఆత్మీయ సంఘంలోని విశ్వాసులు, కొరింథీ సంఘంలోని ఆత్మీయత లోపించిన విశ్వాసులు కూడా పరిశుద్ధులుగానే పిలువబడ్డారు

వ్రాసినప్పుడెల్ల ‘క్రీస్తు యేసు నందు’, ‘క్రీస్తు యేసులో’ అనే పదములు వాడినట్లు గుర్తించగలం. అనగా ఈ పరిశుద్ధులకు మూలం ‘క్రీస్తు యేసు’ అని స్పష్టంగా గుర్తించగలం. ఎఫెసీ పత్రిక మొదటి అధ్యాయంలో సంఘంలోని విశ్వాసి యొక్క చిరునామా ఏమిటో, అతను ఎవరో ఆత్మ ద్వారా విశదీకరించిన విషయాలు మనలను ఆనందడోళికలలో ముంచెత్తాలి. పౌలు, ఆత్మ ద్వారా సంఘంలోని విశ్వాసి ఉనికిని భూమి పునాదులు వేయబడక పూర్వమే దేవుని మనస్సులో ఉన్నట్టు గమనించాడు. తండ్రియైన దేవుడు క్రీస్తు ప్రభువులో ప్రతి విశ్వాసిని ఎంపిక చేసి, ముందుగా నిర్ణయించినట్లు వారిని దీవించినట్లు గుర్తించగలం.

వేల సంవత్సరాల తరువాత మనం ఈ లోకంలో జన్మించినప్పుడు ప్రతి విశ్వాసి రక్షణ పొందడానికి అన్ని ఏర్పాట్లు చేసాడు. తండ్రియైన దేవుని ద్వారా ఆకర్షింపబడ్డాం (యోహాను 6:44), కుమారుని ద్వారా క్షమించబడ్డాం (మత్త 9:6). కేవలం ఆయన బలియాగ మందు విశ్వాసముంచుట వలన రక్షించబడి సంఘంలో చేర్చబడ్డాం. ఈ సంఘమునే సార్వత్రిక సంఘం అంటారు. సార్వత్రిక సంఘంలో చేర్చబడడానికి ముందు జరుగు అద్భుత కార్యములలో మొదటిది పాపక్షమాపణ, రెండవది దేవుని నీతి ఆపాదించబడుట. ఈ రెండు కార్యాలు ఆ వ్యక్తిని పరలోకానికి అర్హునిగాను, పరలోక పౌరుని గాను చేస్తాయి. అతని అంతరంగం పరిశుద్ధంగా మారిపోతుంది. ఈ కార్యాలు శాశ్వత కార్యాలు. వీటిలో మార్పు జరుగదు. ఆ తరువాత ఆత్మ దేవుడు తన నివాసాన్ని ఆ వ్యక్తి దేహంలో ఏర్పరుస్తాడు. రోమా 6:33లో, “దీనిని క్రీస్తు యేసులోనికి బాప్తీస్మం పొందుట” అని పేర్కొంటారు. ఈ కార్యాల ద్వారా విశ్వాసి భద్రత నిత్యత్వం వరకూ కొనసాగుతుందని గ్రహించగలం.

విశ్వాసి అంతరంగం పరిశుద్ధపరచబడడం మాత్రమే కాదు గాని, ఏ ధర్మశాస్త్రం కూడా ఆ వ్యక్తిని దోషిగా నిర్ధారించలేదు. తద్వార అతని అంతరంగం పరిశుద్ధత, నిర్దోషత్వంతో నిత్యత్వం దాక నిండిపోతుంది. దేవుడు ఆ వ్యక్తిని ‘పరిశుద్ధుడు’ అని పిలుచుటకు అన్ని విధాల సరిపోగలడు. ఆ వ్యక్తిని దేవుడు పరిశుద్ధుడుగానే చూస్తాడు. దీనినే ‘స్థానం’ లో పరిశుద్ధత అంటారు. అందుకే సంఘంలోని ప్రతి విశ్వాసి పరిశుద్ధుడుగా పిలువబడ్డాడు. ఫిలిప్పీ సంఘం లాంటి ఆత్మీయ సంఘంలోని విశ్వాసులు, కొరింథీ సంఘంలోని ఆత్మీయత లోపించిన విశ్వాసులు కూడా పరిశుద్ధులుగానే పిలువబడ్డారు (ఫిలిప్పి 4:20–23, 1 కొరింథీ 1:2, 2 కొరింథీ 1:1).

### పరిశుద్ధుల విషయంలో దేవుని కోరిక

ఎఫెసీ 1:4– “మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.”

సార్వత్రిక సంఘంలో చేర్చబడిన ప్రతి విశ్వాసి,

స్థానికంగా విశ్వాసుల సంఘంలో సభ్యునిగా ఉండి తీరాలి. అంతరంగంలో పరిశుద్ధత, నిర్దోషత్వం ఉచితంగా దేవుని కృప వలన పొందిన పరిశుద్ధుడిగా పిలువబడిన ఈ వ్యక్తి నుండి పరిశుద్ధత, నిర్దోషత్వం బహిరంగపరచబడాలి. అతని లేక ఆమె జీవిత విధానంలో అభ్యాసం చేయబడాలి. ఇది కూడా ప్రభువు కృప ద్వారానే సాధ్యం. ఒక అయోగ్యుని దేవుడు యోగ్యునిగా ప్రకటించాడు. యోగ్యునిగా ప్రకటించబడిన ఈ అయోగ్యుడు, తన జీవిత విధానంలో తనను భూమి పునాదులు వేయబడకమునుపే నిర్ణయించి, పిలిచి, అంతరంగంలో పరిశుద్ధత నిచ్చిన ప్రభువుకు తగినట్టు జీవించబద్ధుడు.

ఎఫెసీ 1వ అధ్యాయంలో పౌలు, విశ్వాసిలో దేవుడు ఏమి చేశాడో వివరించి, 4వ అధ్యాయం నుండి పరిశుద్ధ జీవన విధానం ఎలా బహిర్గతం కావాలో వివరిస్తున్నాడు. ఆత్మ దేవుని నివాసం కలిగిన ప్రతి విశ్వాసి దేవునిపై ఆధారపడుతూ, దేవుని సంతోషపరచడానికి ఈ లోకంలో ఆయనకు తగినట్లు జీవించడానికి తనలోనే కొంత కోరిక కలిగి ఉంటాడు. దేవుడు విశ్వాసిని పరిశుద్ధునిగా ప్రకటించాడు. అయితే విశ్వాసి కూడా పరిశుద్ధునిగా జీవించడానికి సంసిద్ధత చూపాలి. ఎఫెసీ 2:10లో దేవుడు ముందుగా నిర్ణయించిన సత్‌క్రియలు చేయడానికి విశ్వాసి ఆయన 'సృష్టి', 'చేతిపని' అని పౌలు ఆత్మ ద్వారా వ్రాసాడు. అంతరంగంలోని పరిశుద్ధత బాహ్య జీవితంలో అభ్యాసంలోనికి రావాలనే దేవుడు ఆ విశ్వాసిని రక్షించి ఒక నూతన సృష్టిగా చేసాడు. ఈ మంచి క్రియలు కూడా ఆయనే ముందుగా నిర్ణయించాడు (ఎఫెసీ 2:10). ఆయన విశ్వాసిని మంచి క్రియలు చేయడానికి సృష్టించాడు. అతనిని పరిశుద్ధునిగా ప్రకటించడం మాత్రమే కాదు, ఆ పరిశుద్ధ సత్‌క్రియ ద్వారా బహిర్గతం కావాలని సవాలు చేస్తున్నాడు.

ప్రతి పరిశుద్ధుని సత్కార్యాలు చేయడానికి సంసిద్ధునిగా చేయువాడు దేవుడే! విశ్వాసి దేవునితో సహవాసం చేస్తున్నప్పుడు అనుదిన జీవితంలో సిలువ శక్తిని అనుభవిస్తూ వాక్యానికి విధేయత చూపిస్తున్నప్పుడు, ఆత్మ దేవుని అధికారం క్రింద జీవిస్తున్నప్పుడు, ఆత్మ దేవుడు, దేవుని వాక్యమును ఖండించుటకు, తప్పుదిద్దుటకు, నీతియందు శిక్ష చేయుటకు ఉపయోగిస్తాడు (2 తిమో 3:16-17). తద్వారా మనస్సులో రూపాంతరం, జీవన విధానంలో మార్పు, సత్‌క్రియల నేరవేర్పు జరుగుతుంది. ఇది ఆత్మ దేవుని కార్యం. ఇలాంటి నూతన సృష్టిగా చేయబడిన వారి సమూహమే పరిశుద్ధుల సమాజం, దేవుని సంఘం. భారతదేశం ఇలాంటి సంఘాలను చూడాలని ఆశతో ఎదురు చూస్తుంది.

### యు.ఇ.యస్.ఐ-సంఘం

యు.ఇ.యస్.ఐ సంఘం కాదు కాని సంఘమునకు అనుబంధ సంస్థ. యు.ఇ.యస్.ఐలోని వ్యక్తులు ప్రాథమికంగా దేవుని సంఘమునకు చెందిన వ్యక్తులు. యు.ఇ.యస్.ఐ సంఘానికి ప్రత్యామ్నాయం కాదు, కారాదు. సంఘంలో ఉండే కొందరికి ప్రభువు విద్యార్థుల మధ్య సేవా భారాన్ని ఇచ్చి వారిని యు.ఇ.యస్.ఐలో పని కొరకు పిలిచారు. వీరు పరిశుద్ధుల సమాజంగా పిలువబడుచున్న వేరువేరు స్థానిక సంఘముల నుండి వచ్చిన వారుగా అంతరంగంలో శాశ్వతంగా ప్రభువు చేత పరిశుద్ధపరచబడి పరిశుద్ధులుగా, నిర్దోషులుగా బహిరంగ జీవితంలో జీవించే వ్యక్తులుగా ఉండి వారికప్పగించబడిన పరిచర్యను నమ్మకంగా కొనసాగించ బద్ధులై ఉన్నారు. సార్వత్రిక సంఘ నిర్మాణ క్రియను ప్రభువు కొనసాగిస్తుండగా, యు.ఇ.యస్.ఐ కూడా ప్రభువుతో కలిసి ఈ నిర్మాణ క్రియలో పాలు పంపులు తీసుకోవలసి ఉంది. సంఘం నుండి వచ్చిన పరిశుద్ధులతో సంఘ నిర్మాణ క్రియలో పాలు పొందుచూ, సంఘానికి పరిశుద్ధులను తిరిగి చేర్చుచు తమ వంతు పాత్రను నెరవేర్చాలి. ఆత్మ దేవుడు పరిశుద్ధులను సన్నిద్ధులను చేయు నిర్మాణ క్రియలో కూడ తను వంతు ప్రాత పోషించాలి. యు.ఇ,యస్.ఐ-సంఘం, ఇచ్చి పుచ్చుకొనే ప్రక్రియను కొనసాగిస్తూ ప్రభువు వచ్చు పర్యంతం ప్రభువు మెచ్చే పరిచర్య జరుపును గాక! ●

కే. దేవిడ్ రాజకుమార్, విశ్రాంత కాలేజీ అధ్యాపకుడు, సీనియర్ గ్రాడ్యుయేట్, గుంటూరు. యు.ఇ.యస్.ఐ-ఏపీ

మే నెలలో 'సంఘం' అనే శీర్షికలో వివిధ ఆర్టికల్స్ ప్రచురించడానికి సహాయపడిన హనోక్. బి. ఆనంద్, చర్చ్ రిలేషన్స్ సెల్ సెక్రటరీ మరియు డిపార్ట్‌మెంట్ సభ్యులకు వివి ఎడిటోరియల్ బోర్డ్ కృతజ్ఞతలు తెలుపుచున్నది.




# CHURCH GROWTH AND APOSTASY

**One of the hindrances to the church growth is Apostasy. Why do apostates or cults prosper?**

**By T B FRANKLIN**

The church was inaugurated on Pentecost in 33-AD at Jerusalem. The Apostles and disciples were commanded to be witnesses in Jerusalem and in all Judea and Samaria and to the ends of the Earth. Start where we are placed! They were given the great commission to go and make disciples of all nations baptizing them in the name of the Triune God. His presence was assured to the very end of the age. The Lord asked us to "GO". We need permission to "STAY"!

This great commission holds good for all the disciples. We see in the Acts they covered their generation with the Gospel. The church grows by propagation of the Gospel. The five ministries of the church given in Eph 4:11-13 are to prepare God's people for works of service, so that we grow into unity and maturity as that of Christ. It is team work and team growth .No one grows alone.

The growth of the church was hindered by internal and external factors then and now. In this article, let us focus on Apostasy. What is apostasy? It means abandonment or renunciation of a religious or political belief or principle. It is heresy. Simply put, it is moving away from the faith that was once for all entrusted to the saints. These apostates or heretics are compared in the letter of Jude to clouds without rain, autumn trees without fruit, wild waves of the sea foaming up their shame and wandering stars. Paul calls them savage wolves and says that these men will arise within the church and distort the truth in order to draw away disciples after them. Our Lord tells us to watch out for false prophets who come in sheep's clothing but inwardly they are ferocious wolves. Let us not get carried away by spiritual gifts and talents which are abused. Eventually they end up in cults. A cult is a group of people polarized around someone's interpretation of the Bible and is characterized by major deviations from Orthodox Christianity relative to the cardinal doctrines of the Christian faith, particularly the fact that God became man in Jesus Christ.

## Why do cults prosper?

1. They provide answers to the confused generation.
2. They meet human needs.
3. They make a favourable impression.

Spiritual infants are easy prey to these false teachers. Unless doctrine is taught in the churches and fellowships and the truth is made live and lived by the members, we cannot face the cults. These people have mega churches and command huge audience. The orthodox church looks like a minority group in comparison.

## The characteristics of cults

- New Truth
- New interpretation of Scripture.
- A non-Biblical source of authority
- Another Jesus
- Rejection of Orthodox Christianity
- Double-talk
- Non-Biblical teaching on the nature of God
- Changing Theology
- Strong Leadership
- Salvation by works
- False Prophecy

> “ The sure mark of a cult is what it does with the person of Jesus Christ.



The sure mark of a cult is what it does with the person of Jesus Christ. All cults ultimately deny the fact that Jesus Christ is God the Son, the second person in the Holy Trinity and mankind's only hope.

## Some of the well-known cults

The apostates of first five centuries are back with new names and leaders.

- Jehovah's Witnesses
- Mormonism
- Transcendental Meditation
- Theosophy
- EST
- Children of God
- The Unification Church/Moonies
- The Way International
- The Worldwide Church of God
- Christian Science
- Unity

## Present day cults and leaders

1. Word of Faith Movement.
2. New Apostolic Reformation.
3. Name it Claim it.

Leaders are - Benny Hinn, Kenneth and Gloria Copeland, Kenneth Hagin, Joel Osteen, Creflo Dollar, Joyce Meyer, Joseph Prince, Eddy Baker, Bill Johnson, Jesseduplantis, Peter Wagner etc.,

Their basic teaching is

1. God wants all Christians to be rich and prosperous.
2. Physical healing for Christians is guaranteed if they have enough faith.

It is a prosperity gospel! A health and wealth gospel! They even have channels to telecast their programmes! We have similar people locally in AP and Telangana. These apostates confuse and even convince us by speaking gibberish, claim healings for money, drive out demons (stage managed?) and claim divine authority over nature, diseases, family problems and unemployment. If we can cross check, we can know the truth. They are bringing a bad name to Christendom.

## The beliefs of Orthodox Christianity

The doctrinal basis of UESI is almost the same as any protestant church. General agreement among the three branches of Christendom regarding authority i.e., Roman Catholic, Eastern Orthodox and Protestant – RCM accepts 66 books+ Apocrypha+ Church Tradition as authoritative, Eastern Orthodox accepts 66 books+ church tradition and Protestants accept 66 books only as authoritative.

As Bible believing Christians, we know that God is personal, eternal and triune. However, the cults each deny one or more of the essential Bible doctrines. If only the true Gospel overtakes the second wave of corona, what a change it would make to this world! May God give us the discernment to identify and isolate the false from the TRUTH! •

**T B FRANKLIN,** Graduate, Nacharam Zone, Hyderabad.

చర్చ్ స్పెషల్

# సంఘ క్షేమాభివృద్ధిలో యు.ఇ.యస్.ఐ పాత్ర



– హనోక్. బి. ఆనంద్

యు.ఇ.యస్.ఐ ఒక సంఘం కాదు. ఒక అంతర్‌శాఖోద్యమం. యు.ఇ.యస్.ఐ సభ్యులు తమ స్థానిక సంఘంలో చురుకైన ప్రాత పోషించాలని స్పష్టం చేయబడింది.

సంఘం దేవుని స్వాస్థ్యం. సంఘమునకు క్రీస్తు శిరస్సు. సంఘంలో ఇ.యు, ఇ.జి.యఫ్ సభ్యులంగా మంచి ప్రవర్తన కలిగియుండి మాదిరికరమైన జీవితం జీవిస్తూ రక్షణ పొందిన విద్యార్థులను ఆరాధనకు నడిపిస్తూ వివిధ సంఘ కార్యక్రమాలలో పాల్గొంటూ, తమ తలాంతులతో, ఆత్మ వరములతో, వనరులతో సంఘంలో తగిన ప్రాత పోషించాలి.

**విద్యార్థులు**

ఇటీవల కాలంలో ఇ.యు విద్యార్థులు ఆదివారపు ఆరాధనకు క్రమంగా వెళ్ళకుండా, చిన్న చిన్న కారణాలు చూపించి ఆరాధనకు వెళ్ళకపోవడం మన ఆత్మీయ క్షీణతను చూపుతుంది. ఆరాధనకు ఆలస్యంగా వెళ్ళడం, ఆరాధన అవ్వకముందే ముందుగా బయలుదేరుతూ పాస్టర్, తోటి విశ్వాసులతో కలవకుండానే వస్తాం. ఇది

మంచి పరిణామం కాదు. దీని వల్ల ఇ.యు సాక్ష్యం సంఘంలో పాడవుతుంది. యు.ఇ.యస్.ఐ లో ఎప్పుడూ ఇలాంటి టీచింగ్ ఇవ్వరు. స్థానిక సంఘంలో చురుకుగా ఉంటూ సమయాన్ని పాటించడం, ప్రోత్సాహంగా పాల్గొనాలి.

## గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ వర్కర్స్

ఆదివారం ఆరాధనకు, వార కార్యక్రమాలలో క్రమం తప్పకుండా హాజరు కావాలి. మనకు తెలియకుండానే అనేక విషయాలు మన పిల్లలు, ఇ.యు విద్యార్థులు గమనిస్తూ వాటిని పాటిస్తారు గనుక మాదిరి చూపుదాం.

కుటుంబమంతా కలిసి సిద్ధపడి సంఘానికి వెళ్ళడం, సమాయాన్ని పాటించడం, ఉత్సాహంగా పాల్గొనడం కుటుంబంలో ఒక క్రమశిక్షణను తీసుకువస్తుంది. ఇతర విశ్వాసులతో కలిసి దేవున్ని ఆరాధించడం, ప్రభువు బల్లలో పాలుపొందడం చాల ప్రాముఖ్యం. "కొందరు మానుకొను చున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగుచేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:24-25).

ఆదివారం నాడు లోకల్‌గా జరిగే ఇ.యు/ఇ.జి.యఫ్ కార్యక్రమాలు జరుపుకోకపోవడం మంచిది. తప్పని పరిస్థితులలో సాయంత్రం 2 గం॥ ప్రోగ్రాం సరిపోతుంది. సంఘంలో సమయపాలన దేవుని సన్నిధిని గౌరవించడమే.

## తలాంతులను, వరములను సంఘాభివృద్ధికై వాడాలి

1. **పాటలు పాడుట:** దేవుని మహిమార్థమై పాటలు పాడాలి, దేవుని మాత్రమే ఘనపరచాలి.
2. **వాయిద్యములు:** వాయిద్యముల ద్వారా దేవుని స్తుతించాలి. చిన్నతనం నుండి కుటుంబ ప్రార్థనలో మన పిల్లలకు వాయిద్యాలు వాయించడం అలవాటు చేయాలి.
3. **సండేస్కూలు:** ఇది చాలా ప్రాముఖ్యమైన బాధ్యత. సంఘంలో చిన్న బిడ్డలను ప్రభువు దగ్గరకు నడిపించి రక్షణ అనుభవం పొందేలా సండేస్కూలు టీచర్లుగా బాధ్యతవహించాలి.
4. **యూత్ మీటింగ్:** క్రైస్తవ యౌవనస్తులు నామకార్థ క్రైస్తవులుగా చలామణి అవుతూ, లోకానికి దగ్గరవుతూ నిజమైన రక్షణ అనుభవం లేక దేవునికి దూరమవుతూ సంఘానికి, కుటుంబానికి ఎంతో అవమానం తీసుకువస్తున్న క్లిష్ట పరిస్థితులను ప్రతి సంఘం ఎదుర్కొంటుంది. కావున గ్రాడ్యుయేట్స్ చక్కని బోధన, కౌన్సిలింగ్ ఇవ్వడానికి ముందుకు రావాలి.
5. **వాక్య పరిచర్య:** ప్రార్థనాపూర్వకంగా సిద్ధపాటు కలిగి సంఘ సేవకులకు వాక్య పరిచర్యలో సహకారియై సంఘమును ఉజ్జీవపరిచే విధంగా మనవంతు కృషిచేయాలి (1 కొరింథీ 12:18).

ఇనాక్ గారు ఎగ్‌మోర్‌లోని వెస్లి చర్చికి క్రమం తప్పకుండా వెళ్ళుతూ సండేస్కూలు టీచర్‌గా పనిచేసారు. క్రమంగా చర్చినందు జరిగే సాయంకాలపు కార్యక్రమాలకు హాజరయ్యేవారు.


1949లో మద్రాస్ పట్టణానికి వచ్చిన తరువాత జెహోవాషమ్మ (హెబ్రోను) సంఘానికి హాజరైనప్పుడు, పరిచర్యలో పాలుపొందుతూ 1960లో సంఘపెద్దగా దేవుడిచ్చిన బాధ్యతను తీసుకున్నారు. ఆయన మనకు మంచి మాదిరి.

> **"యు.ఇ.యస్.ఐ పరిచర్యలోను అలాగే మద్రాసులో జెహోవాషమ్మ సంఘంలోను పరిచర్య చేస్తూ సమయం గడిపేవాడిని.**
>
> **"నేను సంఘానికి ఇచ్చిన దానికంటే నేను సంఘం నుండి పొందినది ఎక్కువ.**
>
> – ప్రొఫెసర్ హన్నింగ్‌టన్ ఇనాక్

"సంఘమంటే ఒక కట్టడం, ఒక నిర్మాణం, ఒక అందమైన భవనం కాదు. "అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడిన వ్యక్తుల సమూహం" (1 పేతురు 1:19). ఈ వాక్యాన్ని ధ్యానిస్తే సంఘంలో విద్యార్థుల, గ్రాడ్యుయేట్ల, స్టాఫ్ వర్కర్స్ పాత్ర ఎంతో అమూల్యమైనది, అవసరమైనదిగా కనిపిస్తుంది. సౌవార్తీకరించడం, శిష్యులనుగా చేయడం, నమ్మిన వారిని సంఘాన్ని, సమాజాన్ని సేవించేటట్లు ప్రోత్సహించడం యు.ఇ.యస్.ఐ విశిష్ట లక్షణం.

కాబట్టి విద్యార్థి పరిచర్య దర్శనం కలిగి మనం వెళ్ళే సంఘంలో విద్యార్థులంగా, గ్రాడ్యుయేట్స్‌గా, స్టాఫ్ వర్కర్స్‌గా మంచి సాక్ష్యం కలిగియుండుటకు మనలను మనం దేవునికి సమర్పించుకుందాం. సంఘ అభివృద్ధికి తోడ్పడుదాం. ●

**హనోక్. బి. ఆనంద్,** చర్చ్ రిలేషన్స్ సెల్ సెక్రటరీ, నిజామాబాద్




# ఓపెన్ హోం కోవిడ్‌కు ముందు, తరువాత

– ఎబినెజరు, దేజి సునళిని

యు.ఇ.యస్.ఐ ను సమాజానికి దేవుడిచ్చిన గొప్ప బహుమతి. ఓపెన్ హోమ్స్ ద్వారా యు.ఇ.యస్.ఐ పరిచర్య విస్తరించబడింది. ఇజియఫ్‌కు ఉన్న 8 లక్ష్యాలలో 6వ లక్ష్యం క్రిస్టియన్ హోం. దానిలో భాగమే ఓపెన్ హోం.

**ఉద్దేశం**

"గ్రాడ్యుయేట్లు క్రైస్తవ గృహాన్ని స్థాపించుకొనుటకు సహాయం చేయుట".

**ఓపెన్ హోం ఒక పవర్ హౌస్**

ఓపెన్ హోం ఒక పవర్ హౌస్ అని చెప్పుటలో సందేహం లేదు. చిన్నపాటి పరలోకం లాంటిది. విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు ఓపెన్ హోంలో పెంచబడతారు. హృదయాలు తెరిచి, మనస్సు విప్పి మాట్లాడుకునే స్థలం. విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు తమ సమస్యలు చెప్పుకొని, పరిష్కరింపబడి, బలపరచబడి తద్వారా దేవుడిచ్చే సమాధానం పొందుకుంటారు. ఓపెన్ హోం ఇ.యు పరిచర్యలో కీలక పాత్ర పోషిస్తుంది.

**కోవిడ్‌కు ముందు**

గ్రాడ్యుయేట్స్ ఇళ్ళకు విద్యార్థులు, యంగ్ గ్రాడ్యుయేట్లు, క్రొత్తగా వివాహమైన జంటలు వస్తూ ఉండేవారు.

**ఎ) ఆత్మీయ దీవెనలు**

ఆత్మీయ సంగతలు మాట్లాడుకొనేవారు. క్వయిట్ టైమ్, పిబియస్, ప్రార్థనా జీవితం గూర్చి మాట్లాడుకొని, ప్రార్థన చేసుకొని ఆత్మీయ బలం, దేవుడిచ్చే ఆశీర్వాదం పొందుకుంటారు. బైబిలోని అర్థం కాని విషయాలు నివృత్తి చేయబడతాయి. మరిముఖ్యంగా దేవుని చిత్తం తెలుసుకోవడం గూర్చి నేర్చుకుంటారు.

**బి) సమస్యల పరిష్కారం**

నిజ జీవితంలో ఎదుర్కొనే సమస్యలు అన్నవాళ్ళతో బాయ్స్, అక్కవాళ్ళతో గార్ల్స్ పంచుకొని సమస్యలు, సవాళ్ళ కొరకు ప్రార్థన చేసుకొని వాటికి పరిష్కారం పొందేవారు.

**సి) ప్రేమను పొందుకొనే స్థలం**

ఆతిథ్యమివ్వడం గొప్ప పరిచర్య. అందులో ప్రేమ కనుబడుతుంది. అక్కవాళ్ళు, అన్నవాళ్ళు విద్యార్థులతో మాట్లాడడం, వారిని గూర్చి పట్టించుకోవడం, అవసరమైతే ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది. స్నాక్స్ ఇవ్వడం, భోజనాలు పెట్టడం చేసేవారు. వ్యక్తిగత శ్రద్ధ చూపించడానికి అవకాశం లభించేది. ఈ విధంగా విద్యార్థులు ప్రేమను పొందుకొనేవారు.

**డి) కూడికలు జరిగే స్థలం**

కొన్ని ఓపెన్ హోమ్స్ నందు వన్‌డే రిట్రీట్స్, ఇ–క్యాంపులు, ప్రేయర్ మీటింగ్స్, గెట్ టుగెదర్ సమావేశాలు జరుగుచుండేవి. ఇవి జరగడానికి గ్రాడ్యుయేట్లు తమ గృహాలను తెరిచి ఉంచేవారు

**కోవిడ్ తరువాత**

లాక్‌డౌన్ సమయంలో మనుష్యులు భయంతో బయటకు వెళ్ళని పరిస్థితి. మన నాయకులకు, సభ్యులకు దేవుడు

మంచి జ్ఞానం ఇచ్చాడు. దేవుని కృప ద్వారా మనమందరం జూమ్ ద్వారా బిబియస్‌లు, ఇబియస్‌లు, యంపిసిలు ప్రేయర్ కాన్ఫరెన్స్‌లు, క్యాంపులు కలిగియున్నాం. వాట్సాప్, షార్ట్ వీడియోలు, మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ ద్వారా వివిధ కార్యక్రమాలు జరుపుకుంటున్నాం. కొంతమంది సింగిల్ గ్రాడ్యుయేట్స్, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వారికి గ్రాడ్యుయేట్ కుటుంబాలు ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నారు.

ప్రస్తుతం కోవిడ్ సెకండ్ వేవ్ కొనసాగుతున్న తరుణంలో మనుష్యులందరూ భయాందోళనలకు గురి అవుతున్నారు. కోవిడ్ ఆగిపోయిన తరువాత ఫిజికల్ గ్యాదరింగ్స్ కలిగి, నియమాలు పాటిస్తూ పరిచర్యను కొనసాగించుటకు పూనుకొందాం. దేవుని సహాయం కోరుదాం.

**మన బాధ్యతలు**

**ఎ) ప్రార్థన చేయాలి**

ప్రస్తుత పరిస్థితులు చాలా భయంకరంగా ఉన్నవి. చాలా మరణాలను మనం చూస్తున్నాం. కోవిడ్ అంతమయ్యేలాగున ప్రభువును ప్రార్థించుదాం. మన దేశంలో అనేకమంది ప్రార్థనా పరులను దేవుడు లేపాలని ప్రార్థించుదాం. దేవుడు మన దేశాన్ని స్వస్థపరుచునట్లు భారంతో ప్రార్థించుదాం.

**బి) సువార్త ప్రకటించబడాలి**

అందరూ అంతట మారు మనస్సు పొందాలని, ఇంతవరకు సువార్త వినని వారికి ప్రకటింపబడులాగున ప్రార్థిద్దాం. యస్‌యంయస్, వాట్సాప్, ఆన్‌లైన్, ఫోన్ కాల్స్ ద్వారా సువార్త ప్రకటిద్దాం. సువార్త ప్రకటింపబడకపోతే పరిచర్య కుంటుబడుతుంది. నూతన విద్యార్థులను గెలవలేం. యు.ఇ.యస్.ఐ దర్శనాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిన బాధ్యత మన మీద ఉంది. అలా చేయకపోతే దానికి బాధ్యులం మనమే.

**తీసుకోవలసిన జాగ్రత్తలు**

ప్రార్థనా పూర్వకంగా సంసిద్ధులవుదాం. యస్‌యంయస్ పాటిద్దాం. యస్ అనగా 'శానిటైజ్', యం అనగా 'మాస్క్' యస్ అనగా 'సోషల్ డిస్టెన్స్'. మంచి ఆహారం తీసుకుంటూ, పరిశుభ్రత పాటిస్తూ, అవసరమైతేనే బయటకు వెళ్ళదాం.

---

**– ఎబినేజర్, టీచర్ (మాథ్స్), దేజి సునళిని, జె.యల్ (ఇంగ్లీష్), క్రిస్టియన్ హోం డిపార్ట్‌మెంట్ మెంబర్స్.** వీరు కుటుంబంగా నల్గొండ ఇజియఫ్‌లో పాల్గొనుచున్నారు

♦♦♦♦♦♦♦♦♦♦♦♦♦






# Jagtial

By N. Mohan

Jagtial town is the district head quarter of Jagtial district and is a part of old Karimnagar district. It is a P.G college centre. Nearly 37 colleges are established in the town along with some premier institutions like JNTU-K and Agriculture college. It is a home to more than 20,000 students.

## New Beginning

It all started as a humble beginning on 18th January 2019. We had no local student contacts except for one graduate Mr. Praveen who came from a nearby village for work. By the grace of God, we **started a prayer cell**. We had no open home to gather, so we met in CSI church ground. Three members who knew ministry - Graduate Praveen and Students- Samson and Ramesh participated along with me. They came from nearby villages for the gathering and on the same day we decided to gather every Friday from 4:00-5:00 p.m. The prayer cell continued from January 2019 up to May 2019.

## General Information

**Students - 20,000**

**Colleges - 37**

**Believing Boys -17**

**Believing Girls - 35**

**Families - 08**

**Single Men - 02**

**Single Women - 02**

God extended His grace to our small group. We invited known Christian friends for our prayer gathering. Slowly, our group began to grow and a few more members joined us - Daniel, Yohanan, Ajay, Keeravani, Miriam and Gangaram.

Soon after this, God enabled us to conduct a one-day gospel retreat on 20th March 2019 in CSI Sunday school old building. Pastor Rev. Anandam cheerfully gave permission. Our dear graduate Mr. Joseph from NTPC and myself shared the word of God. Nearly 21 students attended. Ms. Keeravani helped us to invite students from agriculture college. Mr. Praveen was the coordinator. Two graduates - Mr. Krupakar and Mr. Joel came from Hyderabad to help in singing and music. Altogether 35 members attended. We witnessed great response from students and we continued our prayer cell.

God helped us to plan students Christmas in another church on 15th December 2019. Mr. Joseph from NTPC shared gospel. Nearly 50 students attended. Mr. Ramesh invited students from his village and Mr. Praveen invited students from his college and from another hostel.

**Enlarging Boundaries**

Almighty God answered our prayers. He sent graduates from different places. Mr. Sadanandam and Mrs. Jyothi family migrated from Jannaram as Mrs. Jyothi got a job in Minority residential school. Ms. Archana joined as Assistant professor in agricultural college and Mr. Naveen family came by transfer and one student Br. Prashanth got seat in JNTU-Kondagattu. Their arrival was a great blessing for the Jagtial ministry. During lockdown Sis. Archana initiated a bible study for agriculture students via zoom and Br. Prashanth and Br. Praveen initiated a bible study for local and JNTU students through teleconference.

**Combined Gathering** was held on 21st Feb 2021. 5 families (including staff), 5 students and 4 single graduates attended. It is a great turning point for our Jagtial ministry. EGF-committee was formed on the same day.

| | |
|---|---|
| President | :Mr. Sadanandam |
| Secretary | :Mr. Praveen |
| Prayer Secretary | :Mrs. Archana |
| Treasurer | :Mr. Samson |
| Senior advisor | :Mr. Naveen family |

EGF bible study is scheduled from 7:30 pm every Wednesday; student's bible study is scheduled from 7:30pm on every Saturday. By God's mercy, both are functioning regularly and meaningfully.

God blessed Jagtial ministry with 17 Boys, 35 Girls, 8 families, 2 single men and 2 single lady graduates. One combined BBS and one EGF is being conducted regularly.

**Prasing points**

1. God enabled us to start BBS and EGFand both meetings are regular and meaningful.
2. Many new students and graduates are added to ministry.
3. Formation of EGF committee 2020-21.

**Prayer Points**

1. Pray for consistency and growth in ministry. All students should join the BBS.
2. All graduates and students should understand UESI vision and involve actively.
3. To form ICEU committee, EU committee in Agriculture college and JNTU-K.
4. More local students and graduates to join us. •

**N. Mohan,** Staff, North Telangana Region



# అరిమతయియ యోసేపు

– బ్యూలా హరిబాబు,

ఆనాటి ప్రజలు మెస్సీయ కోసం ఎదురు చూశారు
ఈనాడు మనం పునరుత్థానుడైన యేసును వెనుతిరిగి చూస్తున్నాం
క్రైస్తవ విశ్వాసం, రక్షణ, నాకు ఆధారం-పునరుత్థానం
క్రీస్తు సువార్త సందేశానికి మూల ఆధారమే –పునరుత్థానం

యెషయా 53:9 ప్రవచన నేరవేర్పుకై అందరి పాపాల నిమిత్తం సిలువలో మరణించిన యేసును సమాధి చేయుటలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అరిమతయియ యోసేపు. 'యోసేపు' అను పేరు బైబిల్లో చాలా ప్రసిద్ధి చెందినది. యోసేపు అను పేరును హీబ్రూలో 'యోసేప్' గా చూడవచ్చు. దీని అర్థం 'దేవుడు వృద్ధి చెందించును'. 'అరిమతయి' అనగా ' దేవుని కొరకు చచ్చిన సింహం'.

## పూర్వపరాలు

యోసేపు తండ్రి పేరు మత్తయి. అరిమతయియ అనే పట్టణముకు చెందిన వాడు కాబట్టి అరిమతయియ యోసేపు అని పిలువబడ్డాడు. యెరూషలేముకు వాయువ్య నున్న ఎఫ్రాయిం ప్రాంతంలోని యూదాలో ఒక పట్టణం అరిమతయియ. ప్రవక్తయైన సమూయేలు జన్మించిన, జీవించిన, మరణించిన, జమాధి చేయబడిన ప్రాంతం (1 సమూ 1:1, 9, 25:1). పాత నిబంధనలో 'రామా' అను పట్టణం, నూతన నిబంధనలోని 'అరిమతయియ' గా పిలువబడుతుంది.

యోసేపును గూర్చి నాలుగు సువార్తలలోను వ్రాయబడింది (మత్తయి 27:57–61; మార్కు 15:42–47; లూకా 23:50–54; యోహాను 19:38–42). ఇతను చాలా ప్రాముఖ్యమైన వ్యక్తి అని అర్థమవుతుంది. యోసేపు ఒక యూదుడు. యేసు క్రీస్తును రోమా ప్రభుత్వం తిరస్కరించింది. యేసును సిలువ వేయాలని తీర్పు ఇచ్చింది. యేసు క్రీస్తు ద్వారా స్వస్థత పొందిన వారు, నమ్మిన వారు ఎవ్వరూ కూడా సిలువలో మరణించినప్పుడు తనతో లేరు. యేసును వెంబండించిన 11 మంది శిష్యులు చెదిరిపోయారు. అటువంటి సమయంలో యేసును సమాధి చేయుటకు అరిమతయియ యోసేపును దేవుడు వాడుకున్నాడు.

**గుర్తింపు**

1. ధనవంతుడు (మత్తయి 27:57)
2. రహస్య శిష్యుడు - యూదుల భయం వలన రహస్య శిష్యుడిగా ఉన్నాడు (యోహాను 19:38)
3. యూదా పట్టణపు సభ్యుడు (లూకా 23:50)

యేసు ప్రభువు బోధలు విని చాలామంది ఆయనను వెంబడించారు. 12 మంది శిష్యులను ఆయన ఏర్పాటు చేసుకున్నాడు. రహస్య శిష్యులు ఇద్దరు

1) అరిమతయియ యోసేపు 2) నికోదేము (యోహాను 19:39)

వీరు రహస్య శిష్యులే గాని చిత్తశుద్ధి గలవారు. వీరి జీవితంలో క్రీస్తు మరణం, ఆయన పునరుత్థానం ఎక్కువ ప్రభావం చూపాయి. యేసు సిలువ వేయబడిన తరువాత బహిరంగంగా యేసును వెంబడించినవారుగా తమను వెల్లడిపరచుకున్నారు.

**లక్షణాలు**

- యేసు శిష్యుడు (మత్తయి 27:57) - యేసు బోధనలన విని వాటి ప్రకారం జీవించిన వ్యక్తి (యోహాను 8:31). యేసును హృదయ పూర్వకంగా వెంబండించిన శిష్యుడు. సిలువ విలువ తెలిసిన నిజమైన శిష్యుడు.
- సజ్జనుడు (లూకా 23:51) - ధనవంతుడైయుండి తన మాటలలో, ప్రవర్తనలో ఎలాంటి గర్వం లేని మంచి వ్యక్తిత్వం గలవాడు.
- నీతిమంతుడు (లూకా 23:51) - నైతిక విలువలు కలిగి వ్యక్తిగా సమర్థించబడినవాడు.
- ఘనత వహించిన ఒక సభ్యుడు (మార్కు 15:47) - యూదుల అత్యున్నత న్యాయస్థానమైన సంహేద్రిన్ సభలోని 70 మందిలో ఒక సభ్యుడు. చాలా ఉన్నతమైన పదవిలో ఉన్నవాడు.
- ఇతరుల ఆలోచనలకు సమ్మతింపనివాడు (లూకా 23:51) - యేసును సిలువ వేయాలనే అన్యాయపు తీర్పుకు ఒప్పక వారి ఆలోచనలతో ఏకీభవించనివాడు.
- దేవుని రాజ్యం కోసం ఎదురుచూసేవాడు (మార్కు 15:43, లూకా 23:51) - ఘనత వహించిన సభ్యుడై ఉండి దేవుని రాజ్యం కోసం కనిపెట్టాడు.
- ధైర్యవంతుడు (మార్కు 15:43) - యేసు క్రీస్తు చెప్పినట్టు మూడవ దినాన తిరిగి లేస్తాడనే ధృడమైన విశ్వాసం కలిగి యేసును సరియైన రీతిలో సమాధి చేయాలనే ఉద్దేశంతో సాహసించి పిలాతు నొద్దకు వెళ్ళి యేసు దేహమును తనకిమ్మని అడిగాడు.
- రిస్క్ తీసుకొనేవాడు - తన చుట్టు వ్యతిరేక పరిస్థితులు ఉన్నా క్రీస్తు కోసం నష్టపడుటకు ఇష్టపడ్డాడు. సంహేద్రిన్ సభ్యునిగా తన సంపదను, తన జీవితాన్ని కోల్పోవడానికి కూడా సిద్ధపడ్డాడు.
- నిస్వార్థపరుడు మరియు దాతృత్వం కలిగినవాడు - యేసును సమాధి చేయుటకు తన అవసరతను గుర్తించాడు. అతను యెరూషలేము వెలుపల తన సొంత సమాధిని దానం చేసేందుకు గొప్ప ప్రేమ, ధైర్యమును, మక్కువను చూపించాడు. అతను స్వచ్ఛందంగా క్రీస్తు శరీరమును సమాధి చేసే బాధ్యత తీసుకున్నాడు. యోసేపు, యేసు మృతదేహాన్ని తన సొంత సమాధిలో ఉంచాడు (యోహాను 19:38-42)
- మంచి ప్రణాళికపరుడైన వ్యక్తి - తన సమయాన్ని, వనరులను, శక్తిని, ధనమును దేవునిని మహిమపరచడానికి ఇచ్చాడు.

మొదట తన విశ్వాసమును గురించి బహిరంగంగా వెల్లడిచేయనప్పటికీ, యేసు మరణం తరువాత ధైర్యంగా తనను క్రీస్తు అనుచరుడిగా ప్రకటించుకున్నాడు. అట్టి ధైర్యంతోనే తన విశ్వాసాన్ని ప్రకటించాడు. ఫలితంగా, చరిత్రలో గొప్ప అద్భుతం అతని తోటలో సంభవించింది.

**నేర్చుకోవలసిన పాఠాలు**

1. దైవిక జీవితం, మంచి ప్రవర్తన, సంకల్పం కలిగియుండాలి.
2. క్రీస్తు కొరకు నిలకడగా విశ్వాసంలో కొనసాగాలి. వ్యతిరేకతలు ఎన్ని వచ్చినా వెనుతిరుగక వెంబడించాలి.
3. శిష్యుడిగా ఉండాలంటే క్రీస్తు పట్ల మనకున్న అత్యున్నత ప్రేమను కనపరస్తూ, అనుదినం సిలువను మోయాలి. పూర్తిగా దేవునికి సమర్పించుకుంటే దేవుని రాజ్య విలువలను అర్థం చేసుకొని ఆయన రాజ్యం కోసం ఎదురుచూస్తాం.
4. దేవుడు మనకిచ్చిన వనరులన్నింటిపై (సమయం, తలాంతు, ధనం) మనం యజమానులం కాదు. కేవలం గృహనిర్వాకులం. మన విశ్వాసం క్రియలలో కనబరచాలి. 'ఇవ్వడం' మన ప్రాధాన్యతలను, మన నిబద్ధతను, ప్రభువు పై మనకున్న నమ్మకాన్ని మరియు ప్రభువుకు మనం ఎంత గౌరవం ఇస్తున్నామో చూపిస్తుంది. ధారాళంగా ఇచ్చే ప్రజలు దేవునికి నమ్మకంగా ఉండకపోవచ్చేమో, కానీ నమ్మకమైన ప్రజలు ఎల్లప్పుడూ ఉదారంగా ఉంటారు.
5. దేవుడు సంతోషంగా ఇచ్చేవారిని ప్రేమిస్తాడు. ఆయన ఆజ్ఞననుసరించి దేవుని రాజ్య విస్తరణ కోసం ఇవ్వాలి.
6. సువార్త ప్రకటించుటకు అంకితభావం, సంకల్పం, లభ్యత, జవాబుదారీతనం, బాధ్యత కలిగి ఉండాలి.

**ఆదిమ సంఘం**

చరిత్రను పరిశీలిస్తే, యేసు మరణ పునరుత్థానాల తరువాత యోసేపు సువార్త ప్రకటించడానికి మిషనరీగా బ్రిటన్ (యుకె)కు వెళ్ళాడు. యోసేపు తన దైవిక జీవితం, మంచి ప్రవర్తన, ద్వారా అప్పటి ఇంగ్లాండ్ పశ్చిమ భాగాన్ని పాలిస్తున్న "ఎథెల్బెర్టస్" అనే రాజును మరియు ఇతర ప్రభువులను క్రైస్తవ విశ్వాసంలోనికి తీసుకొనివచ్చాడు.

**Inscription on the Tomb of Joseph of Arimathea**

" HERE LIES THE BODY OF THAT MOST NOBLE DISCIPLE, RECORDED IN MATTHEW, MARK, LUKE, AND JOHN, FOR HIS BEGGING THE BODY OF OUR BLESSED SAVIOUR WHEN CRUCIFIED TO REDEEM LOST MEN FROM ETERNAL DESTRUCTION, AND BURYING IT IN A TOMB OF HIS OWN MAKING."

**HE DIED A.D 45, AGED 86**

అతను "గ్లాస్టన్‌బరీ" వద్ద అత్యంత ప్రసిద్ధమైన "అబ్బే" ను కనుగొన్నాడు. ఇది ప్రపంచంలో మొట్టమొదటి చర్చి. యోసేపు మరణించిన రోజు వరకు 42 సంవత్సరాలు పరిచర్యను కొనసాగించాడు. 86 సంవత్సరాల వయస్సులో మరణించాడు. ఆరుగురు రాజులు యోసేపు గౌరవార్థం అతని శవాన్ని తమ భుజాలపై సమాధికి తీసుకువెళ్లారు. ●

**బ్యూలా హరిబాబు, గ్రాడ్యుయేట్, వరంగల్**




**సెంట్రల్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: హైదరాబాద్ – సహో. వై. సత్యవేలు
రంగారెడ్డి – సహో. సి. శ్రీకాంత్
స్టాఫ్:
హైదరాబాద్– సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
రంగారెడ్డి–సహో.ఎ.అప్పారావ్ & సహోదరి సుజానా వెస్టన్
కూకట్‌పల్లి – సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: హైదరాబాద్ – సహో. రాజ్ కుమార్

**తిరుమలగిరి:** స్థానిక ఇయు పరిచర్య, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్, కాంటాక్ట్ విద్యార్థులు యశ్వంత్ మరియు వినయ్‌కుమార్ కొరకు ప్రార్థించండి.

**సనత్‌నగర్:** ఏప్రిల్ 3 జరిగిన గాస్పల్ ఈవినింగ్‌ను బట్టి స్తుతించండి.

పిల్లల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలు, నూతన కమిటీ కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్:** ఇంతవరకు దేవుని కాపుదల, భద్రతను బట్టి, బ్రదర్ సుదీప్ కుటుంబానికి దేవుడు పాపను అనుగ్రహించినందుకు స్తుతించండి.

యంపిసిల కొరకు, కోవిడ్‌తో హాస్పటల్‌లో ఉన్న సిస్టర్ అనిత తల్లిదండ్రులు, బ్రదర్ మణికంఠ కుమారుని ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి, క్రమంగా జరుగుతున్న బిబియస్, ఇజియఫ్‌లను బట్టి, 3 స్పెషల్ ప్రోగ్రాములను నిర్వహించినందుకు స్తుతించండి.

జరుగనున్న పరిచర్య, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, ఇతర విశ్వాసం నుండి వచ్చిన వారు బైబిల్ స్టడీస్ హాజరవ్వడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలో సరైన విధంగా విద్యార్థులను నడిపించునట్లు, కరోనాకు గురైన బ్రదర్ శ్రీకాంత్ సోదరుని కుటుంబం స్వస్థత కొరకు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదల, ఓపెన్ హోంగా ఉన్న బ్రదర్ అభి కుటుంబం, క్రమంగా జరుగుతున్న ఇజిఎఫ్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చొరవ, అన్‌రీచ్డ్ కాలేజిలు, నిరుద్యోగ, అవివాహిత గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** ఫెలోషిప్ రిట్రీట్ మంచిగా జరిగినందుకు, క్రమంగా ఇజిఫ్ జరుగుతున్నందుకు, కోవిడ్ నుండి ఇంతవరకు కాపుదలను బట్టి స్తుతించండి.

యంపిసిలు, ప్రొటెక్ట్ అండ్ ప్రీచ్ ప్రోగ్రాం, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, పరిచర్య, ఉద్యోగమును బాలెన్స్ చేసుకొనేటట్లు, సిస్టర్ మాధురి ఆరోగ్యం, వారి కుమార్తె పరీక్షల కొరకు, పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**వికారాబాద్:** ఎల్‌టి క్యాంప్ మంచిగా జరిగినందుకు స్తుతించండి.

నూతన విద్యార్థుల రక్షణ, విద్యార్థినీల పరిచర్య కొరకు ప్రార్థించండి.

**జీడిమెట్ల:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

కోవిడ్ బారినపడిన బ్రదర్ రాజేష్ సంపూర్ణ స్వస్థత, అవివాహిత, నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**హెచ్‌సియు:** మార్చి 22–27 వరకు జరిగిన మిషన్స్

ఎక్స్‌పోజర్ వాట్సాప్ సిరీస్, జాయిన్ అయిన 40 మంది గ్రాడ్యుయేట్స్, విద్యార్థులను బట్టి స్తుతించండి.

క్రమంగా, అర్థవంతంగా బైబిల్ స్టడీస్, యంపిసిలు జరుగునట్లు, క్రొత్త తరం విద్యార్థి నాయకులను గుర్తించి తర్ఫీదు చేయునట్లు, ఏప్రిల్ 17–24 వరకు జరుగు ఇసి మాడ్యుల్, మే 1న జరుగనున్న 'ఈవిల్ అండ్ సఫరింగ్' టాక్ కొరకు ప్రార్థించండి.

**ఎ.యు:** దేవుని కాపుదల, క్రమంగా జరుగుతున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి

సిస్టర్స్ రోహిణి, శారదా కిషోర్, దీపా కుమార్తె, ఔట్ గోయింగ్ విద్యార్థుల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**నార్త్ తెలంగాణ**

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. కె. శ్రీనివాస్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ – సహో.లూథర్ కింగ్
కరీంనగర్ – సహో.డి.రాము
స్టాఫ్:
కరీంనగర్ – సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
స్టాఫ్ కో–ఆర్డినేటర్ : ఆదిలాబాద్ – సహో. సి.రఘుపతి

**పెద్దపల్లి:** పరిచర్య పట్ల భారం, ఇజియఫ్ ఆరంభం, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు మరియు భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**కాటారం:** ప్రతి ఉదయం ప్రార్థన కూడిక క్రమంగా జరుగుతున్నందుకు, ఇబియస్, ఇజియఫ్, యంపిసిలు క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ కుటుంబం, పరిచర్య బాలెన్స్, వారి పిల్లల ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**జెఎన్‌టీయూఎం:** సెమిస్టర్ పరీక్షల కొరకు, సిస్టర్ శోభ మరియు బ్రదర్ అరవింద స్వామిలకు పి.టి. చాందపిళ్ళ స్కాలర్‌షిప్ వచ్చినందుకు, బ్రదర్ శివ వివాహం, జరిగిన ఇసి మరియు గాస్పల్ ఈవినింగ్, స్థానికంగా నూతన కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

2,3,4 సెమిస్టర్ పరీక్షా ఫలితాలు, మొదటి సెమిస్టర్ పరీక్షలు, నూతన విద్యార్థులతో మంచి సహవాసం, ఇసికి మరియు గాస్పల్ ఈవినింగ్‌కు హాజరైన వారి రక్షణ కొరకు ప్రార్థించండి.

**సిరిసిల్ల:** ఇ.యు, ఇ.జి.యఫ్ సభ్యులు, ఈ విపత్కర పరిస్థితులలో దేవుని కాపుదలను బట్టి స్తుత్తించండి.

క్రమంగా బిబియస్, యంపిసిలు జరుగునట్లు, విద్యార్థులు చదువులో రాణించునట్లు, గ్రాడ్యుయేట్లు ఉద్యోగమునకు, పరిచర్యకు తగిన సమయం ఇచ్చునట్లు, ఔట్ గోయింగ్ విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**జె.ఎన్.టీ.యూ, కొండగట్టు:** దేవుని కాపుదల, క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్, ప్రార్థనా గుంపును బట్టి స్తుతించండి.

క్రొత్త తరం నాయకుల కొరకు, పాస్టర్ అబ్రాహాం గారి పరిచర్య, గత సెమిస్టర్ ఫలితాలు, ఫైనల్ ఇయర్ విద్యార్థుల భవిష్యత్తు, విద్యార్థులు యు.ఇ.యస్.ఐ దర్శనం స్వంతం చేసుకొనునట్లు ప్రార్థించండి.

**మెట్‌పల్లి:** ఈ విపత్కర పరిస్థితులలో దేవుని కాపుదల, క్రమంగా జరుగుచున్న ఇ.జి.యఫ్‌ను బట్టి సుత్తించండి.

ఫలవంతమైన ఇ.జి.యఫ్, విద్యార్థుల బిబియస్, బ్రదర్ వినయ్‌సాగర్, బ్రదర్ పవన్ ఆరోగ్యం, నిరుద్యోగ, అవివాహిత గ్రాడ్యుయేట్స్ కొరకు ప్రార్థించండి.

**గోదావరిఖని:** ఈ మహమ్మారి దినాలలో దేవుని కాపుదల, 'లవ్ క్యాంప్'కు హాజరైన విద్యార్థులను బట్టి, క్రమంగా జరుగుతున్న ఇ.జి.యఫ్, బిబియస్‌లను బట్టి స్తుతించండి.

లవ్ క్యాంపుకు హాజరైన విద్యార్థుల ఫాలో అప్, ప్రేయర్ వాక్స్, చర్చిలో పరిచయమైన విద్యార్థులకు ఇబియస్ ప్రారంభించునట్లు, గ్రాడ్యుయేట్లు పరిచర్యకు సమయం ఇచ్చునట్లు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్ల మధ్య మంచి సంబంధం, గ్రాడ్యుయేట్ల పిల్లలు, ఉద్యోగాలు, వివాహాలు కొరకు, ఉపవాస ప్రార్థనలు, కంబైన్డ్ గ్యాదరింగ్ కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** డివిజన్ ప్రేయర్ మీట్, నూతనంగా ప్రారంభించబడిన ఆన్‌లైన్ బిబియస్‌ను బట్టి సుత్తించండి.

సిస్టర్ మాధవి గారి ఆంటీ నడుము నొప్పి, బ్రదర్ జాన్ రాజేష్ మరియు వారి తల్లి ఆరోగ్యం, బ్రదర్ ప్రవీణ్‌కు సంతానం, బ్రదర్ రమేష్ జీతం వచ్చునట్లు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్లు, స్టాఫ్ ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**హుజూరాబాద్, జమ్మికుంట:** దేవుని కాపుదల, క్రమంగా జరుగుతున్న పరిచర్యను బట్టి స్తుతించండి.

ఇజియఫ్, ఇబియస్, బిబియస్‌లు క్రమంగా జరుగునట్లు, సిస్టర్ మేరి వివాహం, సిస్టర్ జోత్యి ఉద్యోగ బదిలీ, బ్రదర్స్ తిమోతి, మహేష్, అఖిల్, అభిలాష్ ఉద్యోగాలు, బ్రదర్స్ కృపాకర్, దయాకర్,

అభిలాష్, అఖిల్, ప్రశాంత్‌లు క్రమంగా బైబిల్ స్టడీ తీసుకొనునట్లు, బ్రదర్ రాజ్‌కుమార్ తల్లిదండ్రుల రక్షణ, వ్యాపారం, బ్రదర్ మోహన్ ఆరోగ్యం, బ్రదర్ వినయ్ కుమార్ జె.ఇ.ఇ మెయిన్స్ ఎడ్వాన్స్‌కు సిద్ధపాటు, ఓపెన్ హెూమ్స్, పరిచర్య భారం, మంచి నాయకత్వం కొరకు ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నల్గొండ - సహో. సి.హెచ్. రాబర్ట్
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్:
నల్గొండ - సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉష
స్టాఫ్ కో-ఆర్డినేటర్: సూర్యపేట - సహో.సుధాకర్

**నల్గొండ:** ఇంతవరకు దేవుని కాపుదల, భద్రత మరియు నడిపింపును బట్టి, కాలినొప్పి నుండి సిస్టర్ సుజాత స్వస్థత, బ్రదర్ ఎబినేజర్ గారి నూతన గృహాన్ని బట్టి, ఎంజియు విద్యార్థుల ఫాలోఅప్ రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

అన్ని ఇయు, ఇజియఫ్ అర్థవంతంగా పరిచర్యలో పాల్గొనునట్లు, సిస్టర్ నయోమి, బ్రదర్ సుందర్ కుటుంబాల ఆదరణ, దేవుడు అందరిని కోవిడ్ పరిస్థితులలో భద్రపరచునట్లు ప్రార్థించండి.

**నార్కట్‌పల్లి:** కామినేని మెడికల్ కాలేజి, డెంటల్ కాలేజిలో ఇయు పరిచర్య ఆరంభించునట్లు, బ్రదర్ జాషువా రితేష్ కొరకు ప్రార్థించండి.

**షాద్‌నగర్:** బ్రదర్ స్టీఫెన్ వివాహం నిశ్చయమైనందుకు, జరిగిన పిక్నిక్‌ను బట్టి స్తుతించండి
దాని ఫాలోఅప్ కొరకు, ఇయు మరియు ఇజిఎఫ్ బైబిల్‌స్టడీస్ క్రమంగా జరుగునట్లు ప్రార్థించండి.

**వెస్ట్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: నిజామాబాద్ - సహో. జి. మహారాజ్
మెదక్ - సహో. పి. నరేందర్
స్టాఫ్:
ఆర్మూర్-సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
సంగారెడ్డి - సహో.సి.హెచ్.ప్రభాకర్ & సహోదరి సుష్మ
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: సిద్దిపేట-సహో.సి.సిహెచ్.నాగరాజ్

**నిజామాబాద్ జోన్-1:** ఇంతవరకు దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, అవివాహిత మరియు నిరుద్యోగ గ్రాడ్యుయేట్స్, కోవిడ్ నుండి అందరికి కాపుదల, స్టాఫ్ పరిచర్య మరియు క్షేమకరమైన ప్రయాణం కొరకు ప్రార్థించండి.

**సిద్ధిపేట:** గవర్నమెంట్ మెడికల్ కాలేజిలో విద్యార్థినీలకు జరుగుతున్న ఇబియస్‌ను బట్టి, ఇజియఫ్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

విద్యార్థుల బిబియస్, బ్రదర్ వంశీ కరోనా నుండి త్వరగా కోలుకునేటట్లు, స్టాఫ్ బ్రదర్ నాగరాజు ఆరోగ్యం, పరిచర్య, గవర్నమెంట్ హస్పటల్‌లో పనిచేస్తున్న సిస్టర్ శ్రీవాణి కరోనా బారిన పడకుండా కాపుదల కొరకు, అందరికి దేవుని కాపుదల, నిరుద్యోగ మరియు అవివాహిత గ్రాడ్యుయేట్స్, బ్రదర్ చిరంజీవి గృహ నిర్మాణ అవసరతలు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్:** దేవుని కాపుదల, క్రమంగా జరుగుతున్న బిబియస్. ఇజియఫ్, ఈస్టర్ గాస్పల్ ఇవినింగ్, సిస్టర్ సంధ్య స్వస్థతను బట్టి స్తుతించండి.

బిబియస్, ఇజియఫ్, యంపిసిలు క్రమంగా జరుగునట్లు, ఇబియస్ ప్రారంభించునట్లు, బ్రదర్ రాహుల్ ఇంటి పనులు, సిస్టర్ సునంద వివాహం, బ్రదర్ దిలీప్ ఆధ్యాత్మిక ఎదుగుదల, సిస్టర్ దీపిక రక్షణ, సోదరుని ఉద్యోగం, సిస్టర్ గుల్‌షన్ ఆధ్యాత్మిక ఎదుగుదల,ఉద్యోగం, బ్రదర్ రాకేష్ ఆధ్యాత్మిక ఎదుగుదల, బ్రదర్ అనిల్ కుమార్తె షాలోమ్ ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** బ్రదర్ రాజారెడ్డి తల్లి ఈశ్వరమ్మ గారి ఆరోగ్యం (గుండె సర్జరీ జరిగింది), స్టాఫ్ బ్రదర్ ప్రభాకర్, పిల్లలు మరియు కుటుంబ ఆదరణ కొరకు, విద్యార్థులకు క్రమంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు ప్రార్థించండి.

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఖమ్మం - సహో.దయాకర్
వరంగల్ - సహో.యం.అనీల్
స్టాఫ్: నూతన స్టాఫ్ కొరకు ప్రార్థించండి

**వరంగల్:** కోవిడ్ పరిస్థితుల్లో ఇంతవరకు దేవుని కాపుదల, పరీక్షలలో దేవుని సహాయం, విద్యార్థులకు బిబియస్ క్రమంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

కోవిడ్ పరిస్థితుల్లో అందరి కాపుదల, వార్షిక ప్రణాళిక నెరవేర్పు, బిబియస్, ఇబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగున్నట్లు, కమిటీ మెంబర్స్ పరిచర్యలో చొరవ తీసుకునేటట్లు, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, చదువు, సిస్టర్ లత తండ్రి గారు అనారోగ్యం నుండి పూర్తిగా కోలుకునేటట్లు, పరీక్షలు రాస్తున్న వారి కొరకు, సిస్టర్ దివ్య సోదరుని కాలి

గాయం స్వస్థత, కాంపిటేటివ్ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు ప్రార్థించండి.

**భద్రాచలం:** డిటికి హాజరైన వారిని బట్టి స్తుతించండి.

ఔట్‌గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, నూతన విద్యార్థులు ప్రభువులో స్థిరపడునట్లు, కాంపిటేటివ్ పరీక్షలు సిద్ధపడుతున్న వారి కొరకు ప్రార్థించండి.

## Premier Institutes

1. Praise God for the meeting of IIT Bible study regularly.
2. Praise God for the other university (Urdu University, BITS) students who are attending the IIT bible study.
3. Pray that we may have a University Engagement program to have a dialogue with non-Christian students about issues on the campuses and students.
4. Pray for good ministry at IIT Hyderabad, exclusive BBS, and EBS at Urdu university, BITS, EFLU, NALSAR.

## Urban Students Department

1. Praise God for the regular bible studies at Kompally and Tarnaka.
2. Praise God that we could start Teen's weekly bible study for RR District.
3. Pray that we may start new bible studies in the Central Telangana region.
4. Pray that we may have a program for Teens in the Central Telangana region.

## Neighbors

1. Praise God for the Neighbors envisioning program conducted in the EGFs of AU zone, Ameerpet, Hitech city, IDPL, Jeedimetla, Osmania university, Uppal, etc.,
2. Pray that Neighbors Interested Groups (NIGs) may start across the state wherever there is scope.
3. Pray for the comparative study forum of Bible and Quran for interested graduates and students which happens monthly once.
4. Pray for an interfaith dialogue program whereby Christian and Muslim friends share their faith.

## FIS: International Students

1. Praise God for the meetings with the students now and then.
2. Pray that God may open doors to break new grounds.
3. Pray that we may have a refresher program for international students.
4. Pray that students who have gone to their countries should have proper fellowship and settlement in life.



### ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

జూన్ నెలలో వచ్చే ప్రార్థనాంశలకు మే 15వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు editorvv2018@gmail.com కు పంపించగలరు.




– బాదావత్ యాకుబ్

**నా** పేరు బాదావత్ యాకుబ్. మా ఊరు కేవులతండ, బంగితగేండ గ్రామం. మహబూబాబాద్ మండలం. మా తల్లిదండ్రులకు మేము ఇద్దరం కుమారులం. ఇద్దరిలో నేను పెద్దవాడను.

మాది హిందూ కుటుంబం. ఎక్కువగా ముసిలిమ్ దేవుని మ్రొక్కెవాళ్ళం. నేను ఎప్పుడు దేవుని గురించి ఆలోచించలేదు. నేను నా స్నేహితులతో కలిసి ఆల్కహాల్ తీసుకునేవాడను. అప్పుడప్పుడు సినిమాలకు కూడా వెళ్ళేవాడను. అమ్మాయిల పిచ్చి కూడా ఉండేది.

మా పెద్దనాన్న కొడుకు బాలాజి నా రక్షణ కోసం నాతో ప్రార్థన చేయించేవాడు. ప్రార్థన చేసినప్పటి నుండి పాపం చేసినప్పుడు నా జీవితంలో అపరాధ భావన కలిగేది కాని రక్షణ పొందలేదు. తరువాత ప్రార్థన చేయడం మానేశాను. ఇంటర్మీడియట్ వచ్చే సరికి నా జీవితంలో రోజు రోజుకి సంతోషం లేకుండా పోయింది. ఎప్పుడూ చూసిన నా మనస్సులో చిరాకు అనిపించేది. ఏం చేయాలో అర్థమయ్యేది కాదు. ఎవరితో చెప్పుకోలేక కుమిలిపోయేవాడను.

ఇటువంటి స్థితిలో ఉన్నప్పుడు మా అన్నయ్య బాలాజి నన్ను ఇ–క్యాంపుకు పంపాడు. అక్కడ పాపం గురించి మాట్లాడినప్పుడు నా నిజ స్థితిని గుర్తించాను. దేవుడు, 1 యోహాను 1:9వ వచనం ద్వారా నన్ను ఒప్పించి నప్పుడు నా పాపములను ఒప్పుకున్నాను. ఆ క్యాంపులోనే యేసు ప్రభువును జూన్ 13, 2013న నా స్వంత రక్షకునిగా అంగీకరించాను. నా హృదయాన్ని అయనకు సమర్పించాను. ఎప్పుడైతే నా పాపములు ఒప్పుకున్నానో అప్పటి నుండి నా జీవితంలో నిజమైన ఆనందాన్ని చూసాను. ఇప్పటికీ ఆ ఆనందాన్ని అనుభవిస్తున్నాను. నేను రక్షింపబడిన దినాలలో మా ఊరి దగ్గర బైబిల్ స్టడీ కాని ఇయు కాని లేదు. నేను బి.ఎస్సి చేసేటప్పుడు కూడా మహబూబాబాద్‌లో ఇయు లేకపోవడంతో ప్రతిదినం ప్రార్థన చేసుకుంటూ ఉండేవాడను. అప్పుడు మహబూబాబాద్ అవుట్ రీచ్‌గా ఉండేది. నేను ఎమ్మెస్సీ చేయడానికి 2016లో హైదరాబాద్ వచ్చాను. కాచిగూడ హాస్టల్‌లో ఉంటూ విద్యానగర్ జోన్ ఇ.యు, ఇ.జి.యఫ్ పరిచర్యలో పాల్గొనటానికి దేవుడు కృప చూపించాడు. విద్యార్థులను బైబిల్ స్టడీస్‌కు ఆహ్వానించడం, క్యాంపులకు తీసుకురావడం, వ్యక్తిగతంగా యేసు క్రీస్తు గురించి ఇతరులకు చెప్పడానికి, ప్రేయర్ వాక్స్, ఫాలో అప్ చేయడానికి దేవుడు సహాయం చేసాడు. ప్రస్తుతం హయత్‌నగర్ జోన్‌లో ఉంటున్నాను.

### స్తుతి అంశాలు


1. దేవుడు నాకిచ్చిన ఉద్యోగమును బట్టి
2. మా తమ్ముడు కూడా దేవుని నమ్ముకున్న దానిని బట్టి
3. దేవుడు నాలో ఉంచిన సంతోషమును బట్టి

### ప్రార్థనాంశాలు

1. మా తల్లిదండ్రుల రక్షణ కొరకు
2. మా నాన్న త్రాగుడు నుండి బయటపడటానికి
3. మా తమ్ముడు మరియు నా సెటిల్మెంట్ కొరకు
4. నేను, మా తమ్ముడు దేవునిలో ఎదుగునట్లు

బాదావత్ యాకుబ్, జూనియర్ లెక్చరర్, శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల

# Book Review




By RAJ KUMAR

లైబ్రరీ

**Title** : Sacrifice
**Sub Title** : A Challenge to Christian Youth
**Author** : Howard Guinness
**Language** : English
**Pages** : 75
**Publisher** : Young Life

'Sacrifice' is a wonderful book you might not have read. This book is all about the sacrifice involved in the life of a follower of Lord Jesus Christ, the imitation of Christ-likeness, being a useful vessel to God, leading an exemplary life before fellow believers and witnessing to all in colleges, campuses and at the work-places.

I can confidently say that this book is written with the rich experience of the author's walk with blessed saviour Jesus Christ. This book mainly focuses on

1. Christian Sacrifice - the attitude of sacrifice in possessions and sacrificial giving to the Lord even in poverty.
2. Christian Love - love between a husband and wife, love between friends and the opposite sex with practical and lively questions. It speaks of good and bad friendships along with serious consequences.
3. Christian Discipline - Secret Prayer, Humility and Love, Sleep, Food, Quiet Time.
4. Christian Experience - Christian Home, Love, Witness (from the life of the author).
5. The Power of Holy Spirit - the power and vital role of Holy Spirit in the life of a follower is explained well.

Finally, the book poses many powerful questions at the end. Will the young men and women of this generation hold their lives cheap and be faithful even till death? Where are those who will lose their lives for Christ's sake? Where are those who will courageously live in His service? Where are His lovers who love Him and the souls of men more than their own reputations?

The author, Howard Guinness, was the rector of St.Barnabas, Broadway, and was the Anglican Chaplain to Sydney University and was pivotal in establishing Crusaders Christian ministry for students. He then moved to St.Michaels, Vaucuse, before retiring to Wentworth Falls. He was a writer and a poet and wrote an autobiography "Journey Among Students''. He died on 28 July 1979 in Wentworth Falls, New South Wales, at the age of 75. His wife survived him by 35 years, and she died at the age of 103 years.

**Raj Kumar, Staff on Probation, Hyderabad**



# ఐజక్ వాట్స్

(1674 - 1748)

– రూత్ వినయ్

**త**మ గృహంలో జరిగే కుటుంబ ప్రార్థనల సమయంలో ఒక చిన్న పిల్లవాడు ఈ విధంగా కవిత్వం రాశాడు.

“ఓ చిట్టి ఎలుకకు మెట్లు ఎక్కాలని ఉంది, ప్రార్థించాలని తాడు సహాయంతో పైకి ఎగబాకింది.”

చాలా సంవత్సరాల తర్వాత

శిరంబు పాద హస్తముల్
సూచించు దుఃఖ:ప్రేమలు
మరెన్నడైన గూడెనా
విషాద ప్రేమలీ గతిన్?

వెన్ ఐ సర్వే ది వండర్స్ క్రాస్ (When I survey the wondrous cross) అనే క్రైస్తవ గీతాన్ని యువ ఐజక్ వాట్స్ రచించాడు. దేవుడిచ్చిన తలాంతును ఉత్తేజపరిచే పవిత్రమైన పాటలు రాయటానికి ఉపయోగించాడు. తన జీవిత కాలంలో వందలాది విశ్వాసులను, అతని మరణానంతరం లక్షల కొలది క్రైస్తవులను ప్రభావితం చేసే అనేక ఆంగ్ల కీర్తనలను రచించాడు. ఆయన ఆంగ్ల కీర్తనలకు పితామహుడిగా అభివర్ణించారు.

**బాల్య విశేషాలు**

తన చిన్ననాటి నుండి ఐజక్ వాట్స్ తన తండ్రి చదివి వినిపించే దేవుని వాక్యాన్ని వినడానికి, ఆయనతో కలిసి ప్రార్థించడానికి అలవాటు పడ్డాడు. దైవిక విషయాలలో ఆనాటి చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్ సంఘానికి విరోధంగా చేసిన వ్యాఖ్యల కారణంగా అతని తండ్రి రెండు సార్లు జైలు శిక్ష అనుభవించాడు. అటువంటి

తండ్రి ఐజక్ వాట్స్‌కు ఆత్మీయ జీవితంలో ఎదుగుదలకు ఎంతో సహకరించాడు. వారి కుటుంబంలో తొమ్మిది మంది సంతానంలో అతడు పెద్దవాడు. అతడు పదకొండేళ్ల వయసులో ఉన్నప్పుడు అతని తండ్రి పిల్లలందరికీ ఈ విధంగా లేఖ రాశాడు. "తరచుగా లేఖనాలు చదువుచూ మీ హృదయాలలో ఆనందించండి. అన్ని పుస్తకాలు, రచనల కంటే బైబిల్‌ను ఉత్తమంగా లెక్కించండి మరియు ఎక్కువగా చదవండి. దాని సత్యాన్ని మీ హృదయాలలో ఉంచండి" వివేకవంతుడైన వారి తండ్రి, ప్రార్థన మరియు దైవిక జీవితం పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని వారిని ప్రోత్సహించాడు.

**బోధకునిగా తర్ఫీదు**

తర్వాత రెండున్నర సంవత్సరాల కాలం తమ గృహంలోనే క్రైస్తవ ఆరాధనకు పనికి వచ్చే సేవకునిగా ప్రభువు అతనిని పరిచర్యకు సిద్ధం చేశాడు. వాట్స్ తెలివితేటలను గుర్తించిన అతని మిత్రులు ఒక విశ్వవిద్యాలయంలో చదవడానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఆ విధంగా చదవడం ద్వారా అతడు చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో అభిషేకించబడిన బోధకునిగా కొనసాగి ఉండేవాడు. కానీ వాట్స్ వారి సహాయాన్ని నిరాకరించి, నాన్ కన్ఫర్మిస్ట్ అకాడమీ (చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్ నుండి విభేదించిన ప్రొటెస్టెంట్ సంఘం) లో ప్రవేశించాడు. తన మొదటి ఉపన్యాసాన్ని 24 సంవత్సరాల వయసులో బోధించాడు. ఆ తర్వాత అతడు 1702లో లండన్ లోని మార్క్‌లేన్ లోని ప్రసిద్ధి చెందిన ఇండిపెండెంట్ సంఘానికి పాస్టర్ గా నియమించబడ్డాడు.

**సృజనాత్మకమైన పరిచర్య**

వాట్స్ ఒక సమర్థవంతమైన బోధకుడు. అతడు పవిత్ర గ్రంథంలోని సత్యాలను ఎంతో ఘనంగా దేవునికి మహిమ కరంగా ప్రకటించేవాడు. అతడు తన బోధనలో నాటక హావభావాలను తగ్గించి, తాను చెప్పేది వినేవారికి అర్థమయ్యేలా సరళంగా, స్పష్టంగా ఉండడం పై దృష్టి పెట్టాడు. అతని ప్రార్థనలు ఉత్తేజపూరితమైన మాటలతో ఉండేవికావు. ఎందుకనగా, అతడు ప్రార్థించే దేవుడు మనిషి కాదు. ప్రజల వద్ద నుండి ప్రశంసలు, ఖ్యాతిని పొందాలనే కోరిక అతనికి ఉండేది కాదు.

ప్రభువు సేవకు సంబంధించిన కీర్తనలను అనేకం ఆయన రచించాడు. అతడు తన పదహారేళ్ల వయసులోనే లాటిన్, గ్రీక్, హెబ్రూ మరియు ఫ్రెంచ్ భాషలో ప్రావీణ్యం సంపాదించాడు. అంతే కాకుండా 'నేచురల్ ఫిలాసఫీ', గణిత శాస్త్రంలో కూడా రాణించాడు. అతడు తరచూ అనారోగ్యంతో బాధపడినప్పటికీ నేర్చుకోవడానికి తనను తాను సిద్ధం చేసుకునేవాడు.

ఈ అభ్యాసం ప్రభువు పరిచర్యలో అతనికి ఎంతో సహకరించింది. అతడు చిన్న చిన్న పదాలతో కవితలను అల్లేవాడు. అతనిలోని కవితా పటిమను గుర్తించిన తండ్రి, వాట్స్‌ను ప్రోత్సహించాడు. ఆ దినాలలో సంఘంలోని క్రైస్తవ ఆరాధనలో ఆనందాన్ని, గౌరవాన్ని వాట్స్‌కు సంతృప్తి కలిగించలేదు. ఆ విషయంపై తన తండ్రితో చర్చించి ఆరాధనకు సంబంధించి మంచి రచనలు చేయునట్లుగా ప్రోత్సహించబడ్డాడు.

**కీర్తనకారుడిగా వాట్స్**

స్తుతి, ఆరాధనకు సంబంధించిన కొత్త వ్యక్తీకరణలను రాయాలని వాట్స్ కోరిక. వ్యక్తిగత కీర్తి, గౌరవం కోసం అతడు ఎన్నడూ ఆశపడలేదు. అతని సోదరుడు ఈనోక్ కూడా అతడిని ఎంతో ప్రోత్సహించేవాడు. అప్పటికే ఉపయోగిస్తున్న ఆరాధన క్రమాన్ని మార్చడానికి ప్రయత్నించినప్పుడు తాను విమర్శలకు గురి అవుతానని వాట్స్‌కు తెలుసు. అస్పష్టమైన ప్రార్థనలు క్రైస్తవులకు పాడటానికి తగినవి కావు. అతడు కీర్తనలు, పాత నిబంధనలోని నైవేద్యం, యాజకత్వం మొదలగు బోధలను జాగ్రత్తగా ఇమడ్చి పాటలను కూర్చాడు. అతని అద్భుతమైన పాటలకు క్రైస్తవ ప్రపంచం అతనికి రుణపడి ఉంటుంది. అతని తరువాత చాలా మంది సమర్థవంతమైన కీర్తన రచయితలు ఆయనను అనుసరించారు.

వాట్స్ 500 కంటే ఎక్కువ కీర్తనలను రచించాడు. విశ్వాసులు ఎక్కడైతే ఆరాధనకు, ప్రార్థనకు కలుస్తారో అక్కడ వాటిని తప్పకుండా పాడుతూ ఉంటారు. 'మహాత్ముడైన నా ప్రభు' (When I survey the wondrous cross) అనే అద్భుతమైన కూర్పును ఉపయోగించిన రోజు అసంఖ్యాకమైన క్రైస్తవులు ఆయన సన్నిధికి తరలి వచ్చారు. 'శిరంబు పాద హస్తముల్, సూచించు దుఃఖ:ప్రేమలు' అనే చరణం క్రైస్తవ కీర్తనలలో అత్యుత్తమమైనవిగా వర్ణించబడినవి. క్రీస్తు యొక్క గొప్ప త్యాగాన్ని సూచిస్తుంది. ప్రభువు బల్ల సమయంలో గుర్తు చేసుకొనే అందమైన కీర్తన ఇది. క్రీస్తు త్యాగాన్ని స్తుతించడం, ఆరాధించడం ద్వారా దేవునికి కృతజ్ఞతలు చెల్లించడం, ఆయన మహిమను కొనియాడడం వాట్స్ కీర్తనలలో చిత్రీకరించబడ్డాయి.

**ప్రభువు సన్నిధికి ప్రయాణం**

ఐజక్ వాట్స్ తన 74వ సం॥లో ప్రభువు సన్నిధికి వెళ్ళాడు. 26 సం॥రాలు అతడు నిరంతర శారీరక బలహీనతను అధిగమించాడు. దేవుని కొరకు, తన ప్రియమైన ప్రజల కొరకు చురుకైన సేవా జీవితాన్ని కొనసాగించాడు. అతని గురించి సన్నిహితంగా తెలిసినవారు ఆయనను ఎంతో ప్రేమించారు. "అతడు తన రక్షకుని ప్రేమలో నమ్మకంగా మరణించాడు, పవిత్ర గ్రంథంలో లభించిన అనేక అద్భుతమైన వాగ్దానాలను పొందుకొని విశ్రాంతి తీసుకున్నాడు" అని చనిపోయేముందు అతనిని దర్శించిన మిత్రుడు అతని గురించి రాసాడు. "అతనిలో భవిష్యత్‌కు సంబంధించిన నిత్య ఆనందం గూర్చి గాని, మరణానికి సంబంధించిన అయిష్టత నీడను కూడా నేను ఎన్నడు కనుగొనలేదు" అని ఆ మిత్రుడు తెలిపాడు. ఆయనను మరణానంతరం వెస్ మినిస్టర్ అబేలో (West minister Abbey) సమాధి చేశారు. తన పాటల ద్వారా తండ్రియైన దేవుని, కుమారుడైన యేసు క్రీస్తుకు స్తుతి ప్రశంసలు అందించడమే తన జీవితంలో వాట్స్ సాధించిన ఉత్తమమైన గౌరవం.

వాట్స్ రచించిన ఆధ్యాత్మిక పాటలు అనేకం కీర్తన పుస్తకాలలో చేర్చబడ్డాయి. వాటిలో కొన్ని

ఇనాళ్ళు మాకు సాయమై...
దైవాత్మ పరిశుద్ధుడా...
యెహోవా గద్దెముందట...
శ్రీ యేసు రాజ్యముండును...
మహాత్ముడైన నా ప్రభు...
హాయి లోకమా ప్రభు...

తెలుగు భాషలోనికి తర్జుమా చేయబడిన ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలోని పై పాటలన్నీ తెలుగు క్రైస్తవ లోకానికి చిరపరిచితమైనవే. నేటి తరం కూడా ఈ కీర్తనలను నేర్చుకొని స్తుతి ఆరాధనతో దేవుని మహిమపర్చాలని ఆశిస్తున్నాను. •

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల ఆధారంగా వ్రాయబడింది)

**రూత్ వినయ్,** గర్ల్స్ మినిస్ట్రీ డిపార్ట్‌మెంట్ సెక్రెటరీ మరియు కూకట్ పల్లిలో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు



కథానిక

# చర్చ్ ఇన్ కోవిడ్ 21

- వి.శ్యామలా కృపారావు

నాయనా! యాడికి పోతుండావ్? అని పలకరించింది పక్కింటి అవ్వ. ఈడికే చర్చికాడికి పోతావుండా నవ్వా అన్నాను. పోబాకు నాయనా! పాస్టరయ్యకు, పాస్టరమ్మకు కూడా కరోనా వచ్చి నాదంట. ఏం పాడురోగమో ఏమో గానీ, అందర్నీ గుల్ల చేస్తాంది అంది ముక్కుకు చీరకొంగు అడ్డం పెట్టుకుంటూ. నేనేదో మళ్ళీ అడిగే లోపు గబగబా లోపలికి వెళ్ళిపోయినాది అవ్వ.

ఈ వార్త ఇన్యాక మనస్సులో చాలా బాధగా ఉన్నాది. ఏందబ్బ ఎప్పుడూ పార్తనలు చేసే పాస్టరోళ్ళకే వస్తే ఇంగ మామూలోల్ల గతేం గాను? ఏదో సాయంత్రం పూట చర్చి కాడికి పోయి ఆ యమహానో, తబలానో వాయిస్తూ ప్రాక్టీసు జేసేవోన్ని. అదీ కూడా లేకపోయే. ఈ సంగతి అమ్మకి గాని దెలిస్తే అసలు యాడికి పోనీదు. ఇప్పుడిప్పుడే అమ్మకు ఏ ఇషయం చెప్పగూడ్దు. లేకుంటే యాడికి కూడా పోనిదు మల్ల అనుకున్న మనసులో. అలా అనుకున్నానో లేదో మనసులో, యాడికి పోతండావు అబ్బీ! యాడికి పోవడానికి ల్యా చెప్తాండ జూడు. అసలుకు రోజులే బాలేవు. ఈధి ఈధంత కరోనా వచ్చినోళ్ళే ఉండారు. కొందరు చెప్తాండారు. కొందరు అసలు చెప్పకుండానే మామూలుగానే తిరుగతావుండారు. ఎవరికుందో, ఎవరికి లేదో గూడ అర్థం గాకుండ వుంది. అందుకే కూరగాయల కోసం కూడా అంగడికి పోల్యా నేను. ఉన్నదేదో తిందాంలే గాని జాగర్తగా ఉండాలబ్బీ తమాషా కాదు యాడకి పోబాకు అనింది అమ్మ కఠినంగానే. సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి వచ్చే నాన్న పరిస్థితి జూస్తే చాలా జాలికల్గుతది నాకు. నాన్న ఇంట్లోకి రావాలంటే ఎన్ని షరతులో... ఎన్ని జాగర్తలో...

చెప్పులు గేటు దగ్గరే ఇప్పిరావాల. అక్కడనే కాళ్ళు, చేతులు సబ్బుతో కడుక్కొని నేరుగా సానం చేయడానికి పోవాల. ఇడిసిన బట్టలు బయట తీగమీదనే వేయాల. కొన్ని సార్లు నాన్న ఓపికతో జేస్తాడు. కొన్ని సార్లు ఓపిక లేనప్పుడు "నీ జాగర్తలకు నేను రోజూ చస్తాండమ్మ.. ఆరోగమేమో గానీ, నా జాగ్రర్తలకే సావువొచ్చేటట్టు ఉంది" అని ఇస్కుంటాడు.

బాగా ఆలోచిస్తే అమ్మ జెప్పే వాటిల్లో అసలుకు తప్పే లేదు. ఒక్యాళ ఆ రోగమే వస్తే ఇంటోళ్ళు అందరూ బాధపడాల. అందర్నీ జూస్తా వుంది. వార్తలు జూస్తా వుంది కదా అందుకే అమ్మకు ఈ జాగ్రర్తలకే.

* * * * * * * * *

మాయమ్మ ఎందుకో ఈయాల చాలా కిందా మీద అయితావుంది. ఏందమ్మా ఎట్టా వుంది నీకు. ఈయాల అన్నా నాకు బాగానే వుందిరా అబ్బీ! ఆ సరోజినీ నగర్ రెండో లైన్లో ఉంటారు కదా,



సుశీల సిస్టర్ వాళ్ళు. ఆయమ ఈ రోజు పొద్దున్నే చచ్చిపోయిందంటరా. ఈ ఇషయం ఇన్యాక నాకు కాళ్ళు సేతులు ఆడ్డం లేదురా అబ్బీ! అనింది కన్నీళ్ళు బొట బొట కారుస్తూ. పోయినారం ఆ ఆంటితో కలిసి స్త్రీల కూటానికి పోతివి కదామా, అంతలోనే ఎలా సచ్చిపోయినాదమ్మ ఆ ఆంటీ అన్నాను. ఏం జెసెప్ప మంటావురా అబ్బీ ఆ మాయ రోగం కరోనానే. ఊపిరి ఆడనివ్వలేదంట. పిల్లల్ని బాగా సదివించి అమెరికాకు పంపినారు. వాళ్ళు ఆడ ఉద్యోగాలు జేస్తా బాగా బతుకుతా ఉండారు. ఈడ ఆ బ్రదరూ, సిస్టరే ఉంటాండారు. ప్రతి ఆదారాం చర్చికి వస్తాది. అందరినీ పలకరిస్తాది. చాలా మంచిది ఆయమ్మ అంది కన్నీళ్ళు చీరకొంగుతో తుడుసుకుంటూ. ఊపిరి ఆడక ఆసుపత్రికి పోతే బెడ్లు లేవు అని బయటనే యాక్సిజను సిలిండరు పెట్టినారంట. ఏమయిందో ఏమో గానీ మరుసటినాటికే చచ్చి పోయిందంటరాబ్బీ! ఆ బ్రదర్ పరిస్థితి గూడా బాగలేదంట. ఎవరో దూరపు బంధువులు చూస్తాండారంట ఈ విషయాలు. డబ్బులు కడితే ఆ డెడ్‌బాడినీ వాళ్ళే తీసేస్తారంట అని అన్ని ఇషయాలు సెప్పింది అమ్మ ఏడుస్తూ. చర్చి వాట్సాప్‌లో అయితే ఇవే వార్తలు. వాళ్ళకి సీరియస్‌గా ఉంది, వీళ్ళకు సీరియస్‌గా ఉంది పార్తన్లు చేయండి అని. ఆ మరుసటి రోజో మూడో రోజో వాళ్ళ పోటోలు. దాని కింద కుటుంబ ఆదరణ కోసం ప్రార్థించమని. ఊహించని విధంగా ఈ వార్తలు వింటుంటే గుండె తరుక్క పోతుందిరాబ్బీ!

ఒకటి కాదు రొండు కాదు ఎన్నెన్ని వార్తలు ఎన్నెన్ని చావులు... తలుచుకుంటుంటే భయం, కలవరం పుడతాంది అంది శ్వాసను ఎగబీలుస్తూ. నువ్వు పోయి పడుకోపోమ్మా! చానా ఆలోచించాక మనం ఏం జేస్తాం.. పార్తన జేస్తాం... అని నచ్చజెప్పి అమ్మను పడుకోమని జెప్పి, నాయన కోసం ఎదురు జూస్తా వుండా గేటుకాడ. నాయన రాలేదు గానీ నాయన పోను వచ్చింది. ఆఫీసు కాడ అందరికీ కరోనా టెస్ట్‌లు చేసినారంట నాయనకు. పాసిటివ్ వస్తే ఇంక ఇంటికి రాకుండా ఆడ్నే ఆసుపత్రిలో చేరినాడంట. వచ్చే వరకు అమ్మను బాగా జూసుకోమని జాగర్తలు చెప్పినాడు నాయన. ఈ వార్త వినగానే కాళ్ళ కింద భూకంపం వచ్చినట్లు కదిలిపోయినా. ఏందబ్బ ఇంతగాన ఈ పరిస్థితులు దేవుడా! ఎందుకయ్యా ఈ బాధలు. నీ రాకడ తొందరగ వస్తే మేమందరం నీతో వచ్చే వాళ్ళం కదయ్యా అనుకున్న మూల్గుతూ మనస్సులో. "మీరయితే వస్తారు, మరి మిగతావాళ్ళ పరిస్థితి ఏంది?" అన్నాడు దేవుడు.

* * * * * * * * *

దేవుడు మా ప్రార్థన ఆలకించినాడేమో అన్నట్లు మా నాన్న కరోనా నెగిటివ్‌తో ఇంటికొచ్చినాడు. "నాకేమి పెద్దగా లేదు. మైల్డుగానే ఉంది. ఇంట్లోనే ఉండి జాగ్రత్తలు పాటించు" అని మందులు ఇచ్చి పంపినారు ఆస్పత్రి

వాళ్ళు అన్నాడు. అమ్మ చాలా సంతోషపడింది. దేవునికి వందనాలు చేప్తానే ఉంది చాలా సేపటి వరకు.

నాయన, అమ్మ నేను బాగానే ఉన్నాము. మిగతా వాళ్ళ పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. మానక అందరికోసం ప్రార్ధన చేస్తుండాము. కనీసం ఒక పూట ఉపవాసముండి ప్రార్థన చేసినాం. అమ్మ ప్రతిదినం పాస్టరయ్య వాళ్ళకు భోజనం వండి నా చేత పంపిస్తావుంది. చర్చ్ గేట్ కాడ నేను పెట్టి వస్తావుండా. ఇంకా సుధాకర్ అంకుల్ వాళ్ళకి, ఒక రోజు సువార్తమ్మ ఆంటీ వాళ్ళకు ఒకరోజు, అలా రోజు ఎవరికో ఒకరికి అవసరం ఉన్నవాళ్ళకి అంటే క్రిస్టియన్స్‌కే కాదు అవసరత ఉన్నవారికి ఒకరికి లేదా ఇద్దరికి వండి పంపించేది. నాయన అందరికీ కాల్స్ చేస్తూ, ధైర్యపరుస్తూ, ప్రార్థన చేస్తావుండాడు. ఇంట్లో ఇలా పరిస్థితులు ఉన్నాయి. కానీ నా మనసేమో నిరాశతోనూ, నిస్పృహతోనూ ఉండాది. ఏందబ్బ, ఈ పరిస్థితులు. ఎప్పటికీ బాగయ్యేను? తిరిగి మా కాలేజీలు, చదువులు ఎన్నటికీ బాగయ్యేను? రద్దు చేసిన పరీక్షల్లో ఎన్ని మార్కులు ఇస్తారో ఏ గ్రేడ్ ఇస్తారో తెలీదు. పోస్ట్‌పోన్ చేసినవి ఎప్పుడు పెడతారో తెలీదు. ఎంతో దిగులు... భవిష్యత్తు గురించి భయం. ఇవన్నీ ఆలోచిస్తూ ఉంటే... నాకు కూడా జ్వరం తగిలినట్టు ఉండాది. నీరసంగా ఉండాది. ఇలా ఆలోచిస్తా ఆలోచిస్తా పడుకొంటి. ఎప్పుడు నిద్ర పట్టినాదో తెలీదు.



* * * * * * * *

చీకటిగా ఉంది... ఆ చీకటిలో అది పెద్ద మైదానమా లేక పెద్ద నిర్మానుష్య ప్రదేశమా? పెద్ద హాలా? తెలీదు. ఓ ఎత్తైన ప్లేసులో ఓకాయన... కాదు ఒకలాంటి పెద్ద అవతారం కూర్చుని ఉండాడు. అంతా భయంకరమైన నిశ్శబ్దంగా ఉంది. ఆ నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ అంత కంటే భయంకరంగా... రెండు ఆకారాలు నవ్వుకొంటూ పొట్ట చెక్కలయ్యేలా నవ్వుతూ వస్తుండారు. ఎందుకా నవ్వు? పరిస్థితులు చాలా చోట్ల మనకు వ్యతిరేకంగా ఉన్నాయి. అంత సంతోషించే విషయమేముంది? కూర్చుని ఉన్న ఆకారం అంది, ప్రభూ... ఇది ఒక నెల కిందట జరిగింది. అయినా తలుచుకుంటే నవ్వు వస్తావుంది అన్నారు నవ్విన ఆకారాలు. ఆ పాస్టరు అందరి దగ్గరా చందాలు స్వీకరించి చర్చి కట్టారు కదా! మన అనుచరులు ఒక రోజు పోయి దాన్ని కూలగొట్టారు. అవునా! అంది ఆసక్తిగా కూర్చున్న ఆకారం. తర్వాత ఏం జరిగిందో చెప్పండి త్వరగా అన్నాడు పెద్ద ఆకారం. కూలగొట్టిన విషయాన్ని ఉదయాన్నే తెలుసుకున్న పాస్టర్ గారు అందరికీ ఫోన్లు చేసి పిలిపించారు. కూలగొట్టిన చర్చిని చూసి కొందరు స్త్రీలు ఏడుస్తూ... ఇలా చేసిన వారికి దేవుడు తప్పక తీర్పు తీరుస్తాడు. ఉద్రేకంగా అరిచారు. వచ్చిన టీవీ న్యూస్ రిపోర్టర్స్‌తో కొందరు సంఘ పెద్దలు... ఊరికే వదిలిపెట్టం. న్యాయం కోసం పోరాడుతాం అన్నారు. మా సంఘాన్ని ఇలా కొల్లగొట్టిన వారిని ఊరికే వదిలిపెట్టం అంటూ అరచి కేకలు పెట్టారు. ఇదంతా వీడియో చేసి క్రైస్తవ గ్రూపుల్లో పెట్టారు... చదివిన వారు, విన్నవారు కూడా ఇలానే స్పందించారు. ఈ క్రైస్తవులు ఎంత అమాయకులు ప్రభూ... మనం వాళ్ళ సంఘాలను ఎప్పుడో కూలగొట్టాం... సంఘంలోకి గొడవలు, చీలికలు కోర్టు కేసులు, ఆస్తుల వివాదాలు, అనైక్యత, అసమానత ఎన్నో తెచ్చాం. సంఘాన్ని ఎప్పుడో కూలగొట్టాం... వీరు బిల్డింగ్‌ను కూలగొడితే అదే సంఘం... చర్చి అని గగ్గోలు పెడుతున్నారు. ఎంత అమాయకులు ఈనాటి విశ్వాసులు అన్నాడు వారిలో ఒకడు నవ్వుతూ. యేసుక్రీస్తు స్వరక్తం ఇచ్చి కొన్నది ఆ కూలగొట్టిన బిల్డింగ్ అనే మరి అన్నాడు మరొక ఆకారం. మంచిది వాళ్ళు అలా ఉంటేనే మనకు చాలా మంచిది అంటూ మరోవైపు ఉన్న ఆకారంతో మీ సంగతులు ఏంటి? అన్నాడు ఆ కూర్చున్న ఆకారం. ఒక్కొక్కరు ఇలా చెప్పసాగారు.

ప్రభూ! సంఘంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు సండేస్కూల్ పిల్లలు అందరూ కరోనా బారిన పడి... మూలన పడ్డారు... కొందరు ఊపిరి తీసుకోలేక, ఆస్పత్రులకు వెళ్లలేక, వెళ్ళినా ఎవరూ పట్టించుకోక చనిపోతున్నారు. అయినా బుద్ధి రావడం లేదు వారికి. దేవుడు ఏదో అద్భుతం చేస్తాడంటూ ఎదురు చూస్తున్నారు. అయితే వారిలో విశ్వాసం కోల్పోయే చర్యలు చేపట్టండి అన్నాడు కూర్చున్న ఆకారం.

ఫిజికల్‌గా కలుసుకొనే వీలులేకపోయినా వర్చువల్‌గా అందరూ కలుసుకుంటూ ఒకరికొకరు ధైర్యం చెప్పుకుంటూ, ప్రార్ధనలు చేస్తున్నారు అన్నాడు మరొకడు.

ప్రభూ! యు.ఇ.యస్.ఐ వాళ్లయితే పట్టు విడవకుండా దేశం కోసం, ప్రజల కోసం, కరోనా రోగుల కోసం, ప్రపంచం కోసం వైద్య సదుపాయాల కోసం తగుదునమ్మా అంటూ ఉదయాన్నే 5 గం॥లకు ప్రార్థనలు స్టార్ట్ చేస్తూ... జియండి ప్రార్థనలు, రీజనల్‌గా ప్రార్థనలు, స్టేట్‌వైడ్‌గా ప్రార్థనలు అంటూ వాటికి రకరకాల పేర్లు పెట్టినా, ప్రార్థనలు దినమంతా కలిసి చేయడం. రాత్రిళ్ళు వ్యక్తిగతంగా ప్రార్థనల్లో కనిపెడుతున్నరు అంటూ ఇంకా ఏమో చెప్పబోయింది ఆ

ఆకారం. చాలు... చాలు... ఆపు ఆ యు.ఇ.యస్.ఐ పేరు వింటేనే నాకు వళ్లంతా తేళ్ళు, జెర్రులు పాకినట్లు, కొన్ని సార్లు కళ్లు తిరిగినట్లు అన్పిస్తుంది. ప్రతి పట్టణంలోనూ, పల్లెల్లోనూ, ఈ గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్‌గా పిలవబడే వారు మనకు ఆగర్భ శత్రువులు... వీళ్లు చాలా డేంజర్ వీళ్ళు ఇలా విరుచుకుపడితే మన ఉనికికే ప్రమాదం. వాళ్ళని వర్చువల్‌గా కూడా కలుసుకోకుండా ఆటంకాలు కల్పించండి. సెల్‌ఫోన్లలో లైన్స్ కలవకుండా చేయండి... ప్రార్థనలు జరిగే సమయంలో చార్జింగ్ లేకుండా చేయండి. ఇంపార్టెంట్ పనులు, ఫోన్లు వచ్చేటట్లు చేయండి. ఇంటర్నెట్ స్టేబుల్‌గా లేకుండా చేయండి. వర్చువల్‌గా అటెండయ్యి... వేరే పనులు చేసుకునే లాగా అవకాశాలు కల్పించండి... మీరు ఏం చేస్తారో నాకు తెలీదు... వాళ్లని ఆపండి అన్నాడు కూర్చున్న వాడల్లా లేచి గర్జిస్తూ....



"ఎంతమంది మిషనరీలు సేవకులు, పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు... చనిపోతున్నా వీళ్ళకి బుద్ధి రావడం లేదు ఇంకా ఇంకా ప్రార్థన్లు చేస్తారెందుకు?" అని అరిచాడు అసహనంగా. ప్రభూ! మీరు నెమ్మదించే మరొక విషయం. చర్చి సర్వీసులు యూట్యూబ్‌ల్లోనూ, జూమ్‌ల్లోను జరగడం వలన... రొట్టె విరచడం అంటే ప్రభురాత్రి సంస్కారం అనే సంస్కారాన్ని మర్చిపోయారు సంఘస్తులు... మంచిది వాళ్ళు అలానే మర్చిపోవాలి. వాళ్లు ప్రభు బల్లలో పాల్గొనే ముందు... వాళ్ల తప్పులన్నీ ఒప్పుకొని... వాళ్ళ దేవుని క్షమించమని అడుగుతారు... పశ్చాత్తాపపడతారు అలా... అస్సలు జరగకూడదు అన్నాడు.

ప్రభు మరికొంతమంది మిగతా విశ్వాసులతో కలిసి ఏ చర్చితోనూ, ఏ ఆర్గనైజేషన్‌తోనూ సంబంధం లేకుండా వాళ్ళ డబ్బులతో రైల్వే స్టేషన్‌లో పడిగాపులు కాస్తున్న 'వలస కూలీలకు' ఆహారం, మాస్కులు, కొన్ని మందులు లాంటివి సరఫరా చేస్తున్నారు, టిక్కెట్లు కొనించి ఊర్లకు వెళ్లే ఏర్పాటు చేస్తున్నారు. ఈ విధంగా వారు వాళ్ళ ప్రభువు ప్రేమను పంచుతున్నారు.

నో... అలా జరగడానికి వీలు లేదు. క్రైస్తవ్యం అన్నా క్రైస్తవులు అన్నా ఎవరికి సానుభూతి, మంచి అభిప్రాయం, ప్రేమ కలుగకూడదు. మన అనుచరులు అలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రచారం చేయండి. ఎక్కడా క్రైస్తవ విశ్వాసులను ప్రశాంతంగా ఉండనీయకండి. ఇన్ని కష్టాలొచ్చినా, ఇంతమంది చచ్చిపోతున్నా, వీళ్లకు తెలిసి రావడం లేదు. దేవుని దూషించి నా వైపు తిరుగుతారేమోనని చూస్తున్న. అలా జరుగక పోగా, విశ్వాసులు కానీ సాంప్రదాయ క్రైస్తవులు కూడా నన్ను లెక్క చేయడం లేదు. వీళ్లందరినీ ఎలా దారికి తెచ్చుకోవాలో నాకు బాగా తెలుసు... అన్నాడు మళ్లీ కూర్చుంటూ ఆ పెద్ద ఆకారం. వెళ్ళండి... మంచి సమాచారం తీసుకొని రండి... ప్రార్థనలు జరగకుండా అడ్డుకోండి... కుటుంబాల్లో అల్లకొల్లాలు సృష్టించండి. కుటుంబ ప్రార్థనలు, వ్యక్తిగత బైబిలు పఠనాలు, ప్రార్థనలు జరగకుండా చూడండి అంటూ కూర్చున్న వాడల్లా పూనకం పట్టినట్లు... పళ్ళు పటపట కొరుకుతూ... భయంకరంగా గర్జిస్తూ... అనుచరులను తరిమి తరిమి పంపాడు తన పనుల కోసం... కళ్ళు చింత నిప్పుల్లా మండుతుండగా వెనుదిరిగాడు... ఆ పెద్ద ఆకారం.

********

"అమ్మా! అంటూ గావు కేకలు పెడుతూ, సైతాను సైతాను... అంటూ అరిచినా, ఏమైనాది రా అబ్బీ! పీడకల వచ్చిందా? అంటూ పరిగెత్తుకుంటూ వచ్చినారు అమ్మా, నాయన. సంఘం... సైతాను అంటూ ఏదో గొణిగినా! నాయనా నా తలపైన చేయి వేసి "యేసు రక్తమే జయం" "సిలువ రక్తమే జయం" అంటూ పార్తన చేసినాడు. దడ తగ్గింది. ధైర్యం వచ్చింది నాకు. బాగా ప్రార్థన జేసుకో నాయన. భయం వేస్తే 'యేసు రక్తమే జయం – సిలువ రక్తమే జయం' అని ప్రార్థన జెయ్యి. సైతాను పారిపోతుంది అంది అమ్మ. "సరే అమ్మ! ఇంక భయపడనులే" అన్నా.

"మనం పోరాడేది శరీరాలతో కాదు
అంధకార సంబంధమైన లోకనాధులతోనూ
ఆకాశమండల మందున్న దురాత్మల సమూహముల
తోనూ పోరాడుచున్నాము. దేవుడిచ్చే సర్వాంగ కవచం
ధరించకపోతే... మనము వాటిని ఎదిరించేలేము"
అన్నాడు నాయన భుజం తట్టుతూ.
వాళ్ళు వెళ్ళి పోగానే సెల్‌ఫోన్ తీసుకొని మెసేజ్
చూస్తే ఏముంది?

UESI-TS inviting you to a scheduled
zoom meeting
Topic: PRAYER FOR COVID FREE INDIA
Time: Everyday 10:00 a.m.

కల గుర్తొచ్చి పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకున్నా... భయపడుతూనే.

వి.శ్యామల కృపారావు, టీచర్ మరియు ఎ.జి.జోన్‌లో గ్రాడ్యుయేట్‌గా ఉంటున్నారు


True story
Once I was
'unreachable to God'
NO MORE NOW !!!

## Background and past

I am Irfan. I come from a very firm Muslim family background. Even when I was a boy, it was not easy for me to just convert to some other religion, as I had no right to live my life by my choice even if it is a good way of life. I believed that Allah is the only God. I also thought that I was a very good guy because I was doing and following all the religious activities and rituals without missing. Right from my childhood, I was well mannered: had no bad habits; was dedicated to do Namaz for 5 times a day; never missed going to Jamaat; fasted and prayed at the time of Ramzan. I loved and used to boast about my Muslim faith infront of all my non-Muslim friends and bragged to be the best among all my friends. Though I was practicing all the rituals, there was always discouragement of not feeling close to God. I never had the comfort of the warmth of God. I  had no peace in my heart. He was always unreachable to me like when we try to connect and speak to a person on phone but we get a voice message from the other end “the person whom you are trying to call is unreachable”. That was a kind of vacuum and disappointment of being far from God.

## Encounter with Jesus

I had a divine turning point in my life, when I was in my B.tech 1st year at Kadapa EU. My native place is Kurnool. I pursued my higher studies from Kadapa, where I had to stay at a hostel. I had many friends at my college and hostel, but there was a guy whose life style attracted me the most. He was a loving and kind person. His name, Ramanjeneyulu sounds non-christian, but he proclaims Christ Jesus. He and his friends used to pray and read the Bible quietly. They had peace and confidence that God is with them. Indeed I strongly felt that God is with them. In my whole life, I never had such an experience with God (I was strictly following all the rituals, though). My friends never insisted I convert. Once, when Ramanjeneyulu invited me for the Christmas event, I didn’t mind to go with him, because I knew, he can’t take me to a wrong place. There, some bunch of people were singing songs. A pastor came up and shared the message from the Bible called “Prodigal son” and then they prayed. I experienced the newness which was pleasant to my soul. I knew deep down in my heart that my condition was also like the prodigal son. The message was the truth which needs to be applied to every human life that is far from God.

## Changes after salvation, situations at home

After I received Christ Jesus as my personal savior, my thoughts had changed. Untold peace, joy and happiness came in to my heart. Even when I had difficulties the peace of God surpassed all the troubles. I wanted to know more about God, so I got a new testament and started reading. When my parents came to know that I had a Bible with me, they burnt the Bible. For the first time, I was beaten up by my brother. My brother threatened me that he would kill me if he found the Bible again. I came out from my family, but I love, meet, support and respect my family members. I never insist them to believe my faith,

but I pray for them, that they may also know the Truth about God.

**Life with Christ all these years**

Even today I have tough times as before, but with my Christ I know I am more than a conqueror. Though I have life threatening situations, I always have an assurance that I am with my savior.

I am always encouraged by the words of Jesus. "I (Jesus) have told you all this so that you may have peace in me. Here on earth, you will have many trials and sorrows. But take heart, because I have overcome the world" (John 16:33). "Though the mountains be shaken, and the hills be removed, yet my unfailing love for you will not be shaken nor my covenant of peace be removed, says the Lord, who has compassion on you" (Isaiah 54:10).

**Future Plans**

I want to know more about God to share the Gospel of Christ Jesus to my family, friends and my neighbors and to use all my skills and talents for the glory of God. •

**Irfan, Neighbours cell member**

✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦ ✦

## వార్తలు

- వరల్డ్ ఒలింపిక్ క్వాలిఫయింగ్ రెజ్లింగ్ టోర్నమెంట్‌ను భారత్ కాంస్య పతకంతో ముగించింది. పురుషుల గ్రీకో రోమన్ 77 కేజీల విభాగంలో గుర్‌ప్రీత్ సింగ్ భారత్‌కు కాంస్య పతకాన్ని అందించాడు.
- మహిళల టెన్నిస్ డబుల్స్‌లో ప్రపంచ రెండో ర్యాంకర్ బార్బరా స్ట్రికోవా (చెక్ రిపబ్లిక్) కెరీర్‌కు వీడ్కోలు పలికింది.

### ఇఫ్లూలో 33 టీచింగ్ పోస్టులు

హైదరాబాద్‌లోని ది ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ(ఇఫ్లూ).. బ్యాక్‌లాగ్, రెగ్యులర్ ప్రాతిపదికన హైదరాబాద్, దాని రీజినల్ క్యాంపస్‌లు అయిన షిల్లాంగ్, లక్నోల్లో టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ♦ మొత్తం పోస్టుల సంఖ్య: 33
- ♦ పోస్టుల వివరాలు: బ్యాక్‌లాగ్ ఫ్యాకల్టీ పోస్టులు –14, రెగ్యులర్ ఫ్యాకల్టీ పోస్టులు –19.

**బ్యాక్‌లాగ్ ఫ్యాకల్టీ పోస్టులు**

- ♦ పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్.
- ♦ విభాగాలు: లింగ్విస్టిక్స్ – కాంటెంపరరీ ఇంగ్లిష్, మెటీరియల్స్ డెవలప్‌మెంట్, టెస్టింగ్ అండ్ ఎవల్యూషన్, లింగ్విస్టిక్స్ అండ్ ఫొనెటిక్స్, ఎడ్యుకేషన్, అరబ్ స్టడీస్, ఏస్థెటిక్స్, ఫిలాసఫీ.

**రెగ్యులర్ ఫ్యాకల్టీ పోస్టులు**

- ♦ పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్.
- ♦ విభాగాలు: లింగ్విస్టిక్స్ – కాంటెంపరరీ ఇంగ్లిష్, ఫొనెటిక్స్ అండ్ స్పోకెన్ ఇంగ్లిష్, మెటీరియల్స్ డెవలప్‌మెంట్, టెస్టింగ్ అండ్ ఎవల్యూషన్, లింగ్విస్టిక్స్ అండ్ ఫొనెటిక్స్, ఎడ్యుకేషన్, అరబ్ స్టడీస్, ఏస్థెటిక్స్, ఫిలాసఫీ.
- ♦ దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- ♦ దరఖాస్తులకు చివరి తేది: 18.05.2021
- ♦ వెబ్‌సైట్: http://www.efluniversity.ac.in/Application%20FormsRecruitment%202021.php

# TREASURER'S REPORT

## కోశాధికారి కలం నుండి.....

**"యేసు ... ఇశ్రాయేలులో నెవనికైనను నేనింత విశ్వాసమున్నట్టు చూడ లేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను"**
**(మత్తయి 8:10)**

ప్రియమైన **యు.ఇ.యస్.ఐ-టి.యస్** సభ్యులకు ప్రభు క్రీస్తు నామంలో శుభములు.

రోజు రోజుకి పరిస్థితి ఎలా ఉంటుందో తెలియని భయానక పరిస్థితుల గుండా వెళ్తున్నాం అనడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఇంతటి విపత్తుకరమైన సమయములలో కూడా దేవుడు తన మహా కృపను చూపిస్తూ మన బ్రతుకు దినములను పొడిగిస్తున్నందుకు ఆయనకే కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాను. మన ప్రియులు అనేక మంది ఇప్పటికే ఆయన సన్నిధిలోకి చేరారు. విడువబడిన వారి కుటుంబాలకు ఆదరణ కలగాలని ప్రార్థిస్తున్నాను.

ఒక శతాధిపతి యేసు క్రీస్తుతో చెప్పినట్లుగా, "నీవు మాటమాత్రము సెలవిమ్ము, అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడును", అన్ని ఆయన మాటకు లోబడుతాయి అనే అతని గ్రహింపును చూసి యేసు క్రీస్తే ఆశ్చర్యపోయాడు (మత్తయి 8:8). ఆ శతాధిపతి వలె మన విశ్వాసాన్ని ఆయన యందు మరింత పదును పెడదాం. ఇప్పటి పరిస్థితుల నుండి విడిపించగలిగిన దేవాది దేవుని వైపు చూస్తూ, అన్నీ ఆయన ఆధీనంలో ఉన్నాయని గ్రహించి, తగిన సమయంలో ఈ మహమ్మారి నుండి మనలను విడిపించాలని వేడుకొందాం.

పరిచర్య అవసరాలు తీర్చబడుటకు ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికి, ఎంతో త్యాగపూరితంగా ముందుకు వస్తున్న సభ్యులకు ప్రత్యేక వందనాలు తెలియజేస్తున్నాను.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి
2. నూతనంగా తీసుకున్న స్టాఫ్‌ను బట్టి

**ప్రార్థించండి**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7.7 లక్షల కొరకు (పెరిగే అవకాశమున్నది)
2. 2020-21 ఆర్థిక సంవత్సరం అకౌంట్స్ ఆడిటింగ్ జరుగులాగున
3. స్టేట్ ఆఫీస్‌కు కావలసిన వసతుల గురించి
4. స్టడీ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయడానికి
5. 100 కె.వి.ఎ ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ పనులు సకాలంలో పూర్తవులాగున

**ప్రశ్న:** నూతన స్టాఫ్‌ను తీసుకున్న దానిని బట్టి ఆర్థిక అవసరత ఎంత పెరగవచ్చు?
**జవాబు:** నెలకు సుమారు రూ. 60,000 అదనంగా అవసరం అవుతుంది. కాబట్టి అన్ని ఇ.జి.యఫ్ లు గమనించ వలసినదిగా మనవి.

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
డి. అనీల్ కుమార్

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 7.7 Lacs. | | | |
|---|---|---|---|
| Apr-21 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 5,46,218.00 | Field Staff Salaries | 4,30,573.80 |
| Staff Support | 66,000.00 | Office Staff Salaries | 1,00,156.44 |
| Deficit | 11,841.20 | Gratuity Fund | 14,434.00 |
| | | Office Shifting | 22,541.00 |
| | | Repairs & Maintenance | 12,353.96 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| **Total** | **6,24,059.20** | **Total** | **6,24,059.20** |
| | | | - |
| **UESI (Support from EGF's)** | **1,84,400.00** | **UESI** | **1,84,400.00** |


# వే '21 పజిల్
## గలతీయులకు (1-3 అధ్యాయాలు)

**అడ్డం:**

2. అబ్రహాం దేవుని నమ్ముట వలన ఏమని ఎంచబడ్డాడు?
3. ఏ శక్తిగల ధర్మశాస్త్రం వలన నీతి కలుగును? (కుడి నుండి)
6. సువార్త ప్రకటన పౌలునకు యేసు క్రీస్తు ద్వారా ఎలా లభించింది?
7. ఎవరికి బోధించుటకై పౌలునకు సువార్త అప్పగించబడినది?
9. మనుష్యులను సంతోషపెట్టువాడనైతే ________కాకపోవును? (కుడి నుండి)
11. దేని ద్వారా నీతిమంతుడుగా తీర్చబడడు?
13. మనలను క్రీస్తు నొద్దకు నడిపించుటకు ధర్మశాస్త్రం మనకు ఏమాయెను?
14. ఏ బేధము లేదు; మనమందరం క్రీస్తునందు ఏమయ్యాము?

**నిలువు:**

1. క్రీస్తు నందు మనం దేని కోసం వెదుకుచున్నాం?
4. పౌలు ఎందు నిమిత్తం ధర్మశాస్త్రము విషయమై చచ్చినవాడనైతినని అన్నాడు?
5. క్రీస్తు సువార్త కాక మరియొక సువార్త ప్రకటించిన వాడు ఏమవును?
7. దేని కోసం పౌలు కపట సహోదరులకు లోబడలేదు?
8. పౌలు ఏ మతస్థుడైనందున దేవుని సంఘములను హింసించెను?
10. పౌలుతో ఉన్న తీతు ఏ దేశానికి చెందినవాడు? (క్రింద నుండి)
12. ధర్మశాస్త్రం విధించిన క్రియలకు సంబంధులందరు దేనికి లోనైయున్నారు?



– వినోద నాగిరెడ్డి, ఫ్యాకల్టీ ఇన్ హిస్టరీ,
తారా ప్రభుత్వ కళాశాల (ఎ), సంగారెడ్డి

❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋ ❋

# ఏప్రిల్ '21 పజిల్ జవాబులు
## యెహోషువ (20-24 అధ్యాయాలు)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 1 అ | | | | | | 2 ఎ | | |
| | | | నా | | | | | | లి | | |
| | 3 బా | లా | కు | | | | 4 యో | | యా | | |
| | | | | | | | సే | | జ | | |
| 5 మ | న | ష్షే | 6 అ | ర్థ | గో | త్ర | పు | వా | రు | | |
| | | | ను | | | | | | | | |
| | | | భ | | | | 7 హె | | 8 ఫీ | | |
| | | | వ | | | | బ్రో | | 9 నె | మ్మ | ది |
| | | | పూ | | 10 క | నా | ను | | హా | | |
| | | | ర్వ | | | | | | సు | | |
| | | | 11 క | హా | తీ | 12 యు | లు | | 13 గి | లా | దు |
| | 14 షె | కె | ము | | | ద్ధ | | | రి | | |
| | | | గా | | | ము | | | | | |

**విజేతలు**

1. పి. రాణి జగదీష్, మిర్యాలగూడ
2. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి
3. ఆర్. సంధ్య, మిర్యాలగూడ

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.